Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 130 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 07 నవంబర్ 2025






## తెలంగాణ కల్చర్ పుణ్యం కెటిఆర్‌దే: తుమ్మల

2లో..



# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

- సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు
- డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు
- డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి
- శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి
- డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి: సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితో జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ

మిగతా 2లో


# కూటమి ప్రజావ్యతిరేకతపై పోరాటం

### మరోమారు జగన్ పాదయాత్రకు సిద్ధం: పేర్ని నాని



అమరావతి: వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి రాష్ట్రంలో పాదయాత్ర చేయనున్నారని ఆ పార్టీకి చెందిన కీలక నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని వెల్లడించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి పాలనను ప్రజలకు వివరించేందుకు 2027లో మరోసారి ప్రజా సంకల్ప పేరిట పాదయాత్ర చేస్తారని తెలిపారు.

వైఎస్ జగన్ పాదయాత్ర మొదలు పెట్టి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి లేళ్ల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పేర్ని నాని మాట్లాడుతూ తొలి పాదయాత్రలో వైఎస్ జగన్ 341 రోజులపాటు 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి లక్షలాది మందితో బాధలు పంచుకున్నారని పేర్కొన్నారు. పాదయాత్రలో ప్రజల బాధలు తెలుసుకుని ప్రభుత్వంలోకి రాగానే పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ప్రజలకు ఉచితంగా విద్య , వైద్యం ,రైతన్నకు అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చిన తరువాత విధ్వంస పాలనను కొనసాగిస్తున్నారని వివరించారు. పేదవాడికి వైద్యం మరింత చేరువ చేసేందుకు ఐదేళ్ల వైసీపీ పాలనలో 17 మెడికల్ కాలేజీలను ప్రారంభించి 7 కాలేజీలను పూర్తి చేశారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంగ్లిష్ మీడియం రద్దు చేశారని, మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పేర్నినానితో పాటు మేరుగ నాగార్జున, శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు టీజేఆర్ సుధాకర్ బాబు, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీలు అరుణ్‌కుమార్, వరుదు కల్యాణి, హనుమంతరావు, రుహుల్లా పాల్గొన్నారు.






2లో..

# ఎపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ

- 12న పెద్ద ఎత్తున ఆందోళనలు,ర్యాలీలు చేపడతాం
- చంద్రబాబు ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగన్

# ఓట్చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



- సేకరించిన సంతకాల దస్త్రాలను ఢిల్లీకి రవాణా
- జెండా ఊపి ప్రారంభించిన పిసిసి చీఫ్ షర్మిల

2లో..

# పత్తి రైతులను వెంటనే ఆదుకోండి



- కొనుగోళ్లలో ప్రత్యేక దృష్టి పెట్టాలి
- కేంద్రమంత్రికి లేఖ రాసిన అచ్చన్నాయుడు

2లో..



2లో..

# ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఎపి

- దాడులతో మారుతున్న పరిస్థితులు
- డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం
- పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్ జగన్ అనుచరుడు
- వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత

## ఎపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ విద్యారంగంపై సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం దరిద్రపు పని అని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతూ.. మూడేళ్లలో మేము 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. ప్రతి జిల్లాలో గవర్నమెంట్ కాలేజీలు ఏర్పరిచాం. కానీ చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదు. ఇప్పుడు వాటిని ప్రైవేట్ వారికి అప్పగించాలనే ప్రయత్నం చేస్తున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు ఖర్చు చేసి అయినా ప్రజల ఆరోగ్య భవిష్యత్తును కాపాడాలని అన్నారు. చంద్రబాబు మంచి చేయకపోగా, చెడు చేస్తున్నారని విమర్శించిన ఆయన, విద్యార్థులు దీనిపై ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న ర్యాలీలు నిర్వహిస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై డిసెంబర్‌లో ఆందోళనలు చేపడతాం. అంతవరకు చంద్రబాబుకు సమయం ఇస్తున్నామని జగన్ చెప్పారు. అంతేకాకుండా.. 'మా వైసీపీ ప్రభుత్వం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసింది. విద్యా దీవెన కింద రూ.12,609 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికి రూ.20 వేల చొప్పున అందించాం. పేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా చూశాం అని గుర్తుచేశారు. పేదలకు చదువు భారం కాకూడదు. కానీ ఈ ప్రభుత్వం అన్నింటినీ ధ్వంసం చేస్తోంది. పిల్లలు చదవకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. రూ.4,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.2,200 కోట్ల వసతి దీవెన పెండింగ్‌లో ఉంచారు. మా హయాంలో ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.2 లక్షల మందికి ఉపాధి కల్పించాం, అని మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు.

## పత్తి రైతులను వెంటనే ఆదుకోండి

అమరావతి:రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ, ఆధార్ ఆధారిత ।-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్‌ను రాష్ట్ర అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ఓట్చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విజయవాడ: బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కులో ఢిల్లీకి పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ బుధవారం హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధి బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటర్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.

## ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఎపి

అమరావతి:ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా?

మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన



లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే

నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్ధంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ్గ÷ల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్ధంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి

ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు

. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం



హైదరాబాద్: గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.

## బండి బోరబండ ప్రచారానికి అనుమతి నిరాకరణ
## పోలీసుల తీరుపై మండిపడ్డ బిజెపి శ్రేణులు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా చేయనున్న ప్రచారంలో భాగంగా బోరబండలో బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ మీటింగ్‌కు పోలీసులు అనుమతి రద్దు చేశారు. షెడ్యూల్ ప్రకారం బండి సంజయ్ మీటింగ్ గురువారం సాయంత్రం కొనసాగాల్సి ఉంది. తాజాగా ఆయన మీటింగ్ కు పర్మిషన్ ఇవ్వకపోవంతో పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణుల మండిపడుతున్నాయి. కాంగ్రెస్ తమపై కుట్రలు చేస్తోందని, కనీసం ప్రచారం చేసుకోనివ్వకుండా ఇలా పర్మిషన్ కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే తమ సభకు అనుమతి ఇచ్చి రద్దు చేయడమేంటని బీజేపీ ఎన్నికల ఇంఛార్జీ ధర్మారావు ప్రశ్నించారు. కచ్చితంగా సాయంత్రం బోరబండలోనే మీటింగ్ జరిపి తీరుతామని స్పష్టం చేశారు. బీజేపీ శ్రేణులంతా భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వెల్లడించారు.

# చీమల ఫోబియాతో మహిళ ఆత్మహత్య

సంగారెడ్డి: అనేక మంది అనేక రకాల వ్యాధులతో, మానసిక ఇబ్బందులతో చనిపోతుంటారు. ఆరోగ్యం బాగాలేక, లైఫ్ ఫెయిల్యూర్ కావడం, డిప్రెషన్, లోన్ల ఒత్తిడి వంటి కారణాలతో

ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కానీ ఇందుకు భిన్నంగా తాజాగా జరిగిన ఓ ఘటన తీవ్రంగా కలిచివేస్తోంది. ఎలాంటి ఆరోగ్య సమస్యలు, ఫైనాన్సియల్ సమస్యలు, లైఫ్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు లేకపోయినా ఆమె చనిపోయింది. ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసిన సూసైడ్ నోట్ ఒక్కసారిగా షాక్ కు గురి చేస్తోంది. ఇలా కూడా చనిపోతారా? వామ్మో అంటూ ఈ విషయం తెలుసుకున్నవారు ఆశ్చర్యానికి గురవుతున్నారు.సంగారెడ్డిలో జరిగిన ఈ ఘటన తీవ్రంగా కలచివేస్తోంది.ఓ మహిళ అనూహ్యంగా మరణించిన ఘటన సంగారెడ్డి జిల్లాలో జరిగింది. చీమల ఫోబియాతో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని శర్వా హోమ్స్ లో మనీషా ఉరి వేసుకొని సూసైడ్ చేసుకుంది. చీమల ఫోబియాతో తాను చనిపోతున్నానని, తన కూతురు జాగ్రత్త అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చీమల ఫోబియాతో మహిళా చనిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహిణి మరణించడంతో ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

# తెలంగాణ కల్చర్ పుణ్యం కెటిఆర్‌దే: తుమ్మల



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్ అని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం (నవంబర్ 6) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలు, లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ గడిచిన 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్న తుమ్మల.. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు తెలంగాణకు వస్తున్నట్లు చెప్పారు.

# బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

పాట్నా:దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్

వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

### గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు
### గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం
### ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని

జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్లు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది.

## మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు నవంబర్ 6 గురువారం మండల కార్యవర్గ సమావేశాన్ని ఎమ్మిగనూరు మండల అధ్యక్షురాలు ఈరమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరూ కలిసికట్టుగా శ్రమించి మహిళా ఐక్య వేదికను మరింత బలోపేతం చేయాలని కార్యవర్గ సభ్యులను కోరారు. మండలంలో మహిళా ఐక్య వేదిక గ్రామ కమిటీ నిర్మాణాలు చేపట్టాలని, ఆమె కమిటీ సభ్యులకు తెలిపారు. మహిళలు ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందని ఆమె అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు, వ్యతిరేకంగా మహిళలంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె మహిళా ఐక్య వేదిక కార్యవర్గానికి పిలుపునిచ్చారు.కమిటీ సభ్యులు నిబద్ధత కలిగి సంఘ కార్యక్రమాలను నిర్వహించేలా వారికి పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ సభ్యులు ఎలిశమ్మ,సుశీల,రంగమ్మ పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



### : రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ రాజశేఖర్,

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 6 :

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ రాజశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం నందికొట్కూరు మండలం బిజినవేముల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు సిఐటియు నాయకులు ఎస్ ఉస్మాన్ భాష తో కలిసి ఆరబోషణ మొక్కజొన్నలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులు పండించిన ఏ పంటను కొనుగోలు చేయకుండా వ్యాపారస్తులు ,మధ్య దళారుల దోపిడీకి రైతులను వదిలిపెట్టిందని వారు ఆరోపించారు, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని మండల కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కింటం 2400 తో కొనుగోలు చేయాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు, రైతులు మొక్కజొన్నలు కోసి నెలరోజులవుతున్న ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని ఆయన ఆరోపించారు ,ఉచిత పంటల భీమ వర్తింపజేసి వర్షానికి దెబ్బతిన్న రైతులకు పంట నష్ట పరిహారం ఎకరాకు మొక్కజొన్నకు 40 వేల రూపాయలు, పత్తికి 50 వేల రూపాయలు, ఉల్లికి ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం హెక్టార్ కు 50,000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు, వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను మరియు ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజినవేముల రైతులు మా భాష, శాలి పైల్వాన్, హుస్సేన్ మియా, సోడా బాషా, రాజు, రాంబాబు, మద్దిలేటి, వీరస్వామి, ఇలా కట్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో ట్రంప్ వ్యతిరేక పవనాలు !

ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి అఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఆ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్దాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేందుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డా కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న
అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమెక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమోక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు.

## రూ.51 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం..

### రికార్డ్ సృష్టించిన నవోదయ విద్యార్థిని..

**తెలంగాణ:** మంచిర్యాల జిల్లాలోని ఒక వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన రవీన.. తన అద్భుత ప్రతిభతో మైక్రోసాఫ్ట్‌లో కొలువు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. జవహర్ నవోదయ విద్యాలయంలో చదివిన ఆమె.. ఐఐటీలో సీటు సంపాదించి, ఇప్పుడు ఏకంగా రూ. 51 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం సంపాదించింది. పేదరికం అడ్డుకాదని నిరూపించిన రవీన విజయగాథ ఎందరికో స్ఫూర్తిదాయకం. ఇంతకీ ఆమె ఎలా సాధించింది? దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

మంచిర్యాల జిల్లాకు చెందిన ఒక సాధారణ వ్యవసాయ కూలీల కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని.. తన ప్రతిభతో మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలో ఉద్యోగం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. కాగజ్‌నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుకున్న రవీన అనే విద్యార్థిని.. ఈ ఏడాది రూ. 51 లక్షల వార్షిక వేతనంతో మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగానికి ఎంపికైంది. ఈ శుభవార్తను జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ రేపాల కృష్ణ తెలిపారు.

**రవీన విద్యా ప్రస్థానం..**

రవీన విజయం ఎందరికో స్ఫూర్తినిస్తోంది. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, ముడిమడుగు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు బదావత్ ప్రభాకర్-వనిత దంపతుల కుమార్తె రవీన. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం నుంచి వచ్చినా.. చదువుపై ఆమెకున్న ఆసక్తి, పట్టుదల ఆమెను ఉన్నత స్థానానికి చేర్చాయి. రవీన 6వ తరగతిలో జవహర్ నవోదయ



విద్యాలయంలో ప్రవేశం పొందింది. 12వ తరగతి వరకు అక్కడే కష్టపడి చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆ తర్వాత 2022లో ఆమె దేశంలోనే ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థ అయిన 'అలహాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 'లో ప్రవేశం పొందింది.

ఐఐటీ అలహాబాద్‌లో తన ఉన్నత విద్యను అభ్యసిస్తున్న రవీన, ఇటీవల అక్కడ నిర్వహించిన ప్రాంగణ నియామకాల (క్యాంపస్ ప్లేస్‌మెంట్స్)లో తన ప్రతిభను చాటుకుంది. ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీ అయిన మైక్రోసాఫ్ట్ నిర్వహించిన రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఆమె ఎంపికై.. సంవత్సరానికి రూ. 51 లక్షల భారీ వేతనంతో ఉద్యోగాన్ని దక్కించుకుంది. రవీన విజయం పట్ల ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, సన్నిహితులు, తోటి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలైన జేఈఈ మెయిన్ , అడ్వాన్స్‌డ్ వంటి వాటిలో ఉత్తీర్ణత సాధించి ఐఐటీలో సీటు సంపాదించడమే గొప్ప విషయంగా భావిస్తారు. అలాంటి ఐఐటీ నుంచి మైక్రోసాఫ్ట్‌లో ఇంత భారీ ప్యాకేజీతో ఉద్యోగం సాధించడం నిజంగా అసాధారణ విజయం. ఈ విజయం తెలంగాణ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి స్ఫూర్తినిస్తుంది. పేదరికం ప్రతిభకు అడ్డుకాదని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని రవీన నిరూపించింది. ఏపీలో ప్రభుత్వ టీచర్లకు అద్భుత అవకాశం.. రూ.20వేలు, ప్రశంసా పత్రం, పతకం ఇస్తారు.. దరఖాస్తు చేస్కోండి

ఇదిలా ఉండగా.. ఇటీవల క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో అత్యధిక ప్యాకేజీతో ఉద్యోగాలు సాధిస్తున్నవారి సంఖ్య పెరిగిపోతోంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి మొన్న జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో దాదాపు రూ.46 లక్షల భారీ ప్యాకేజీతో ఉద్యోగం సాధించాడు. ఇలా విద్యార్థులకు ప్రతిభ ఉంటే.. ఎంతటి ఉద్యోగం అయినా.. వాళ్ల కాళ్ల దగ్గర ఉండాల్సిందే అని అనడంలో ఇవే నిదర్శనాలు.

## పాతబస్తీ మెట్రో నిర్మాణ పనులపై కీలక అప్డేట్...

**హైదరాబాద్:** పాతబస్తీ మెట్రో నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. 7.5 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ మార్గానికి సంబంధించి స్తంభాల గుర్తింపు, ఆస్తుల సేకరణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే 380 ఆస్తులకు రూ. 360 కోట్ల పరిహారం చెల్లించారు. పాతబస్తీ మెట్రోతో పాటు, తెలంగాణ ప్రభుత్వం మరో మూడు కొత్త మెట్రో కారిడార్లకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో మార్గం నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. ఇందులో భాగంగా.. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైల్ సంస్థ అధికారులు స్తంభాలు నిర్మించాల్సిన ప్రాంతాలను గుర్తిస్తున్నారు. మెట్రో స్తంభాల మార్కింగ్, నంబరింగ్ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. మెట్రో స్తంభాలను రహదారి డివైడర్ ప్రాంతంలో రెండు మీటర్ల స్థలం లోనే నిర్మించనున్నారు. పునాదుల కోసం నాలుగైదు మీటర్ల వరకు తవ్వకాలు చేయాల్సి ఉంటుంది. అందువల్ల జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి అధికారులతో కలిసి మెట్రో అధికారులు భూగర్భంలో ఉన్న మురుగునీటి పైపులు, మంచినీటి పైపులు, విద్యుత్ కేబుళ్లను పరిశీలిస్తున్నారు. ఏమైనా అడ్డంకులు ఉంటే వాటిని పక్కకు జరిపే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ మార్గంలో గతంలో సుమారు 1,100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అంచనా వేశారు. అయితే ఇప్పుడు అలైన్‌మెంట్ మార్పుల వల్ల వంద వరకు ఆస్తుల సేకరణ తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. జులై 31 నాటికి, 380 ఆస్తులకు రూ. 360 కోట్ల పరిహారం చెల్లించారు. మిగిలిన ఆస్తుల సేకరణ పనులు కూడా వేగవంతం చేస్తున్నారు. ఈ పనులు పూర్తయిన తర్వాత పాతబస్తీ మెట్రో మార్గం నిర్మాణం పూర్తి స్థాయిలో ప్రారంభమవుతుంది. ఇది పాతబస్తీ వాసులకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, ట్రాఫిక్ సమస్యను కూడా తగ్గించగలదని అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-కింద మూడు కొత్త కారిడార్లకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తం రూ. 19,579 కోట్ల అంచనా వ్యయంతో 86.1 కిలోమీటర్ల మేర ఈ మార్గాలను నిర్మించ నున్నారు. పాతబస్తీ మెట్రోను నుండి చంద్రాయణగుట్ట వరకు నిర్మిస్తున్నారు. మ్నెత్తం పొడవు 7.5 కిలోమీటర్లు కాగా.. ఈ మార్గంలో సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ,



షంషీర్‌గంజ్, అలియాబాద్, ఫలక్‌నుమా వద్ద స్టేషన్లు నిర్మించనున్నారు. వీటితో పాటు, పాత మెట్రో ఫేజ్-కింద మరో ఐదు కారిడార్ల ప్రతిపాదనలు ఉన్నాయి. వాటికి కూడా డీపీఆర్‌లు సిద్ధమై, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆమోదం రాగానే పనులు మొదలుపెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటిలో మియాపూర్ - పటాన్‌చెరు (13.4 కి.మీ), ఎల్‌బీ నగర్ - హయత్‌నగర్ (7.1 కి.మీ), రాయదుర్గం - కోకాపేట్ (5 కి.మీ), నాగోల్ - శంషాబాద్ (36.6 కి.మీ) ఉన్నాయి. ఈ కొత్త కారిడార్లన్నీ హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గిస్తాయని అధికారులు భావిస్తున్నారు.

## ప్రమాదంలో ఐటీ ఉద్యోగుల ఆరోగ్యం..



**హైదరాబాద్:** సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల పని ఒత్తిడి వల్ల అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని కేంద్ర మంత్రి జేపీ నడ్డా లోక్‌సభలో తెలిపారు. హైదరాబాద్ ఐటీ ఉద్యోగులపై జరిపిన అధ్యయనంలో 84 శాతం మందికి ఫ్యాటీ లివర్, 71 శాతం మందికి ఊబకాయం ఉన్నట్లు తేలిందన్నారు. ఈ సమస్యలను నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని కేంద్రం సూచించింది. ఇందుకోసం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగులంటే వారానికి ఐదు రోజులే పనిచేస్తూ.. భారీ జీతాలు, విలాసవంతమైన జీవితం గడుపుతారనే అభిప్రాయం ఉంది. అయితే ఇది కేవలం నాణేనికి ఒక వైపు మాత్రమే. ఆకర్షణీయమైన జీతాలు, హైఫై లైఫ్ స్టైల్ ఉన్నప్పటికీ.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అనేక రకాల ఒత్తిడికి, అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. డెడ్‌లైన్స్, ప్రాజెక్ట్ ఒత్తిళ్లు, రాత్రిపూట కూడా పని చేయాల్సి రావడం వంటి కారణాల వల్ల మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కంప్యూటర్ల ముందు గంటల తరబడి కూర్చోవడం వల్ల శారీరక శ్రమ లేక తీవ్ర అనారోగ్యం బారినపడుతున్నారు.

హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగుల్లో ఫ్యాటీ లివర్ సమస్యలు అధికంగా ఉన్నాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జే.పీ. నడ్డా లోక్‌సభలో వెల్లడించారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక పరిశోధనలో 84 శాతం మంది ఐటీ ఉద్యోగులకు మెటబాలిక్ డిస్‌ఫంక్షన్-అసోసియేటెడ్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉన్నట్లు తేలిందని, 71 శాతం మంది ఊబకాయంతో బాధపడుతున్నారని చెప్పారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు బదులిచ్చారు.

2025లో 'నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్' లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. హైదరాబాద్‌లోని 345 మంది ఐటీ ఉద్యోగుల్లో 118 మందికి (34.20%) మెటబాలిక్ సిండ్రోమ్ ఉందని, 290 మందికి (84.06%) కాలేయంలో కొవ్వు పేరుకుపోయిందని తేలింది. ఇది ఐటీ ఉద్యోగుల్లో తీవ్రతను సూచిస్తుంది. ఈ సమస్యపై కేంద్రం స్పందిస్తూ.. (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) సహకారంతో ఇండియన్ మెటబాలిక్ అండ్ లివర్ డిసీజ్ ఫేజ్-1 కింద ఫ్యాటీ లివర్ వ్యాధికి సంబంధించిన ప్రాంతీయ ప్రమాద కారకాలను అధ్యయనం చేస్తున్నట్లు నడ్డా తెలిపారు. అలాగే, ఆరోగ్య మంత్రిత్వ శాఖ నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ నివారణ, నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం కింద కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది.

ఐటీ ఉద్యోగులు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని చెప్పారు. జంక్ ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, చక్కెర, సంతృప్త కొవ్వు పదార్థాల వినియోగాన్ని తగ్గించాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ మార్గదర్శకాల ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించాలని, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, అవసరమైనవారిని సరైన వైద్య సలహాల కోసం పంపించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది.

ఉత్తేజిత దినపత్రిక

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి - బిజెపి జిల్లా అధ్యక్షుడు

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం**

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



: బేతంచెర్ల మండలంలో బిజెపి పార్టీని బలోపేతనికి కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అన్నారు.గురువారం బేతంచెర్ల పట్టణంలో సౌత్ ఇండియా కార్యాలయంలోక్రియాశీలక నాయకులతో,కార్యకర్తలతో విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ భాగస్వామిలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నిర్ణయించిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.బిజెపి మండల నాయకులు కేంద్రంలోబిజెపి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

ఈ సమావేశంలోజిల్లా కార్యదర్శి నాగ మోహన్,డోన్ నియోజకవర్గ కన్వీనర్ సందు రమణ,మండల అధ్యక్షుడు దాదాగాళ్ల ఆంజనేయులు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవగ్రహ విగ్రహాలకు ప్రత్యేక పూజలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 6**



సి.బెళగల్ మండలం మారం దొడ్డి గ్రామంలోనీ శ్రీ రామాలయంలో నవగ్రహ, శ్రీ సుబ్రహ్మణ్య, కుమార స్వామి విగ్రహాలను, నాభి శిలం ప్రతిష్ట పూజా కార్యక్రమాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పురోహి తులు ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో పండిత బృంద సభ్యులు, వేద పండితులు ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభించారు. మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా గణపతి పూజ, పుణ్యావాచనం, యాగశాల ప్రవేశం, విగ్రహాలకు జలావాసం, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు దేవత విగ్రహలకు పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

## పిజిఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్ష

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్నవంబర్ 6**



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలోని దరఖాస్తులను సమగ్రంగా విచారించి, పరిష్కరించాలని తహసిల్దార్ వెంకటలక్ష్మి వీఆర్వోలను ఆదేశించారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు పిజిఆర్ఎస్ దరఖాస్తులు, గృహ నిర్మాణ దరఖాస్తులపై వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలను దరఖాస్తులను త్వరితగతిన సమగ్రంగా విచారించి పరిష్కరించాలని, అలాగే గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలాల మంజూరు కొరకు దరఖాస్తుల ఆహ్వానం పై వీఆర్వోలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం విఆర్వోలు రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

## డిసెంబర్ 3 -12-2025 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో దివ్యాంగుల నిర్వహించే కార్యక్రమానికి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 6 గురు వారం నియోజకవర్గ శాసనసభ్యులను డాక్టర్ బి వి.జయా నాగేశ్వర్ రెడ్డి గారిని ఆహ్వానించిన వీహెచ్పీఎస్ సంఘుందివ్యాంగుల సంక్షేమం బాబు గారితోనే సాధ్యం బీసీ సోమన్న VHPS జిల్లా నాయకులు నాగశేషమ్మ VHPS జిల్లా మహిళా నాయకురాలుతెలుగుదేశం పార్టీ నాయకులు మరియు దివ్యాంగుల సలహాదారుడు పందికోన ఈరన్న ఈ సందర్భంగా VHPS కర్నూలు జిల్లా అధ్యక్షుడు బీసీ సోమన్న మరియు VHPS కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగ శేషమ్మ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు దివ్యాంగుల సంఘ సలహాదారుడు పందికోన ఈరన్న,VHPS కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు బోయ శ్రీనివాస్ లు ఎమ్మిగనూరు నియోజకవర్గ సంఘం ఆధ్వర్యంలో జరిగే డిసెంబర్ 3 -12-2025 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ ప్రదాత ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి వి జయా నాగేశ్వరరావు రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దివ్యాంగుల సమస్యలైన ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం మరియు స్టిక్స్ మరియు నందవరం మండలం గోనెగండ్ల మండలం ఎమ్మిగనూరు మండలాల్లో దివ్యాంగుల సంక్షేమ భవనాన్ని ఏర్పాటు చేయాలని. దీనితోపాటు దివ్యాంగులకు 6000 నుండి 10000 రూపాయలకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే ఘనత దక్కుతుందని... ఎమ్మిగనూరు పట్టణంలో దివ్యాంగులకు సంక్షేమ భవనాన్ని డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి గారితోనే సాధ్యమైందని అన్నారు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి వి జయా నాగేశ్వరరావు రెడ్డి గారికి చెప్పడానికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులు ఎమ్మి గనూరు పట్టణంలో నిర్వహించే కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా రావాలని ప్రేమతో ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ నందవరం మండల నాయకులు బోయ యంకన్న, మరియు గోకారి, దేవేంద్ర, VHPS గోనెగండ్ల మండల నాయకులు కులమాల భాష, VHPS ఎమ్మిగనూరు మండల మహిళా నాయకులు బోయలక్ష్మి కాసింది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ బిఅర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 6 గురువారం పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కుర్ని కల్యాణ మండపంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఆయా వార్డులకు సంబంధించిన ప్రజలతో అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వంలో మంచి ప్రభుత్వం అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, పట్టణ కమిటీ సభ్యులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇంచార్జిలు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు మున్సిపల్ ఓపెన్ థియేటర్ నందు మున్సిపల్ కార్మికుల మూడవ జిల్లా మహాసభలు జయ నాగరాజు సిఐటియు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 6 గురువారం సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం సిఐటియు జిల్లా కార్యదర్శి అంజి బాబు మీరు మాట్లాడుతూ మున్సిపల్ కార్మిక వర్గం ప్రజలకు దాదాపు 30 సంవత్సరములు వరకు సేవలు చేసిన వీరి హక్కుల గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదని కార్మికులకు రావలసిన హక్కులు కాలు రాస్తున్నారని అదేవిధంగా బానిసలుగా చూస్తున్నారని విమర్శించారు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు రెగ్యులర్ కోసం పోరాడుతుంటే ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు సంఘీభావం పేరుతో ఇచ్చిన హామీలు అధికారం రాగానే కార్మికులలో చులకనగా చూస్తున్నారని మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను ప్రైవేటుపరం చేయడానికి కూటమి ప్రభుత్వం నెల్లూరు జిల్లాలో ప్రైవేటీకరణ చేయడానికి సాక్షాత్తు గౌరవ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నిర్వహించడం దీనివల్ల నెల్లూరు పట్టణంలో ఉన్న పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 30 రోజులు పోలీసుల లాటించార్జికి బెదరకుండా అక్రమ అరెస్టులకు భయపడకుండా ఉద్యమాలు చేసి ప్రైవేటీకరణ తిప్పి కొట్టారని తెలిపారు ఈ ఉద్యమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలకు ఉద్యమాల శరణ్యమని తెలిపారు 60 సంవత్సరాల పేరుతో అనేక కార్మికులను గ్రాచువిటీ పెన్షన్ ఇవ్వకుండా తొలగిస్తున్నారని అలాగే అనారోగ్య కారణాలవల్ల మృతి చెందిన కుటుంబాలను వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వటంలో కూటమి ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవడంలేదని అందువల్ల అనంతపురం జిల్లా నందు వైజాగ్ జిల్లాలో పోరాడి ఉద్యమాల ద్వారా కార్మికులకు ఉద్యోగాలు ఇప్పించారని సాధించుకున్నారని అదే క్రమంలో ప్రతి జిల్లాలో ప్రతి మున్సిపాలిటీలో కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అనంతరం కర్నూలు జిల్లా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు కే ఇస్మాయిల్ ఉపాధ్యక్షులు సోమన్న జై నాగరాజు ప్రధాన కార్యదర్శి కైలాస్ సహాయ కార్యదర్శి ఓబులేసు శాంతన్న కోశాధికారి మనోహర్ ను మరియు 11 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు గారు ఎమ్మిగూరు మండల సిఐటి అధ్యక్షులు పి గోవింద్ సిఐ సిఐటియు నాయకులు యు రమేష్ ఏ సురేష్ మరియు ఎమ్మిగనూరు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే కాజా బి మునీంద్ర కె గోర్భాషా బి రంగస్వామి కే సాల్మన్ యు లక్ష్మన్న ఎమ్మిగనూరు ఆదోని గూడూరు కర్నూలు ఈ ప్రాంతాల నుండి మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

## 3 గంటలలోనే శిశువు తల్లిని గుర్తించిన మహిళా పోలీస్ లు..!







నంద్యాల జీజీహెచ్ కు నవజాత ఆడ శిశువు తరలింపు..!
ఐసిడిఎస్ అధికారులకు శిశువును అప్పగించిన వైద్యులు
జకీ అక్జాని ఆధ్వర్యంలో శిశువుకు వైద్య సేవలు
శిశువుతోపాటు అంబులెన్స్ లో తరలి వెళ్ళిన ఐసిడిఎస్ బృందం

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి నవంబర్ 6 -:**

అప్పుడే పుట్టిన నవజాత ఆడ శిశువును స్థానిక నందికొట్కూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వదిలి వెళ్లిన సంఘటన పలువురిని కలచివేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నవజాత ఆడ శిశువును గుర్తు తెలియని మహిళ 11.50 సమయంలో వదిలి వెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది గుర్తించి స్థానిక వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ జకీ అక్జాని దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆ వైద్యాధికారి నవజాత ఆడ శిశువును నవజాత శిశువుల స్థిరీకరణ యూనిట్ నందు వైద్య సేవలు అందించి చికిత్స నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీసులు మరియు ఐసిడిఎస్ అధికారులకు వైద్యులు సమాచారం అందజేశారు. వెంటనే పోలీసులు వైద్యశాలకు చేరుకొని సీసీ ఫుటేజీలను పరిశీలించి నవజాత ఆడ శిశువును వదిలి వెళ్లిన మహిళను గురించి ఆరా తీసి గుర్తించారు. మండల పరిధిలోని కొణిదెల గ్రామానికి చెందిన వెంకటశేషమ్మ ,మద్దిలేటి కుమార్తె అయిన శివమ్మ (18) లు పట్టణంలోని సాయిబాబాపేటలో నివాసం ఉంటున్న బంధువైన లావణ్య ఇంట్లో ఉదయం పురుడు పోసుకున్నట్లు పోలీసులు గుర్తించారు . దీంతో మహిళా ఏఎస్ఐ నీతమ్మ , మహిళా కానిస్టేబుల్ దేవమ్మ, కానిస్టేబుల్ బాలకృష్ణ ఆధ్వర్యంలో నవజాత ఆడ శిశువుకు సంబంధించిన వారిని గుర్తించి వైద్యశాలకు తీసుకొచ్చారు. పోలీసులు 3 గంటలలోనే వారి ఆచూకీ చేదించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఐసిడిఎస్ సిడిపిఓ మంగవల్లి ఆధ్వర్యంలో ఐసీడీఎస్ బృందం వైద్యశాలకు చేరుకోవడంతో వైద్యాధికారులు నవజాత శిశువుకు సంబంధించిన సంఘటనను వివరించారు. అనంతరం ఐసిడిఎస్ జిల్లా ఉన్నతాధికారులకు జరిగిన సంఘటనపై నందికొట్కూరు సిడిపిఓ సమాచారం అందజేశారు. దీంతో సిడిపిఓ నంద్యాల నుండి ప్రత్యేక అంబులెన్స్ తెప్పించి అందులో ఐసీడీఎస్ సూపరు వైజర్ లు ఆశీర్వాదమ్మ ,అనురాధ అంగన్వాడీ కార్యకర్తలు రంగనాయకమ్మ ,మంగమ్మ లు నవజాత ఆడ శిశువును నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. అక్కడ నుండి ఐసీపీఓ శాఖ నుండి వచ్చిన సిబ్బందికి మెరుగైన వైద్యం చికిత్స అనంతరం శిశువును అందజేయడం జరుగుతుందని సిడిపిఓ మంగవల్లి తెలిపారు.

## డిగ్రీ కళాశాలలోపూర్వ విద్యార్థుల సంఘం సంయుక్త



**హరితంధ్ర మిషన్ కార్యక్రమం**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 6 :**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందికొట్కూరులో ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్తీక వన సమారాధన, వన మహోత్సవం, వనం మనం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన హరిత్రాంధ్ర మిషన్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కే రంగముని అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ జిల్లా జడ్జ్ పల్లె మోహన్ రావు హాజరై విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన ఉపన్యాసంలో చదువుకునే స్థాయి నుంచే విద్యార్థినీ విద్యార్థులు సామాజిక స్పృహ, సామాజిక బాధ్యత కలిగి ఉండాలని సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ వృద్ధులు వికలాంగులు నిస్సహాయులకి మానవతా దృక్పథంతో సహాయం అందించాలని కోరుతూ తాము జిల్లా జడ్జిగా సర్వీసులో ఉన్నప్పుడు సర్వీసు నుంచి రిటైర్ అయిన తర్వాత కూడా అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని రాబోవు ఐదు సంవత్సరాలలో హరితవనం లాగా తయారవ్వాలని వారు పిలుపునిచ్చారు. అలాగే వనం మనం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటడం అనేటువంటి కార్యక్రమం కూడా చాలా గొప్ప కార్యమని చెట్లు నాటడం అనేటువంటిది భావితరాల భవిష్యత్తుకు మేలు చేయడం అని ఉద్ఘాటించారు . ఈ అవగాహన సమావేశం తర్వాత రిటైర్డ్ జిల్లా జడ్జి పల్లె మోహన్ రావు మరియు వారి మిత్ర బృందం, వెంకట్రావు నందికొట్కూరు గ్రామపంచాయతీ పూర్వ సర్పంచు ఎల్ నరసింహ రెడ్డి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు మండ్లెం రామిరెడ్డి , రిటైర్డ్ టీచర్ శివ రాముడు మరియు 1983 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు సోల్మాన్ రాజు , జార్జ్ , ఖలీదు , ఆర్ట్ శీను , శ్రీకాంత్ గౌడ్ , రంగస్వామి మరియు గోరేటి వెంకన్న శిష్యుడు గాయకుడు వెంకన్న మొదలైన సహృదలందరూ కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం ఒంటిగంట దాకా దాదాపు 80 మొక్కలు కళాశాల ప్రాంగణంలో నాటి కళాశాల పట్ల వారు అభిమానాన్ని చాటుకున్నారు.




ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే రంగముని , వైస్ ప్రిన్సిపల్ పి రవి , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే ఖాజా హుస్సేన్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం గావించారు

# బ్యాంకుల్లో డబ్బులు దాచుకుంటున్నారా?



బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరిగిపోయింది. ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లు వస్తుండటం దీనికి కారణంగా చెప్పొచ్చు. ఆర్‌బీఐ కిందటేడాది మార్చి నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోతున్న వేళ బ్యాంకులు.. లపై మంచి వడ్డీ అందిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఏ బ్యాంకులో ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ప్రజలకు ఇన్వెస్ట్‌మెంట్లపై మనసు మళ్లింది. ముఖ్యంగా కరోనా తర్వాతి కాలంలో ప్రజల్లో ధోరణి మారింది. ఇక పొదుపులో స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్లు వంటివి ఉన్నప్పటికీ.. వీటిల్లో రిస్క్ ఉంటుందని చెప్పొచ్చు. అందుకే బ్యాంకుల్లో చేసే వారి సంఖ్య పెరిగింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గత సంవత్సరం నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోయింది. ఈ క్రమంలోనే 250 బేసిస్ పాయింట్లు పెంచి 4 శాతం నుంచి 6.50 శాతానికి చేర్చింది. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. కేవలం సీనియర్ సిటజెన్లకు మాత్రమే కాదు.. ఎవరికైనా నిర్దిష్ట కాల వ్యవధిలో మంచి రాబడి రావాలనుకుంటే వీటిని ఎంచుకోవచ్చు.

అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వడ్డీ రేట్లను పోల్చుకోవాలి. ఏ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ వస్తుందో చూడాలి. ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు ఒక్కోలా ఉంటాయి. ఇంకా టెన్యూర్లను బట్టి మారుతుంటాయి. అయితే రూ. కోటి లోపు డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎలా ఉన్నాయో మనం ఇప్పుడు చూద్దాం. 6 నెలల నుంచి ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5.25 శాతం నుంచి 5.75 శాతం వడ్డీ వస్తుంది. అదే ఏడాది నుంచి రెండేళ్ల టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై 6.80- 7.10 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపై 7 శాతం వడ్డీ వస్తోంది. ఇక ఐదేళ్లు పైబడిన డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఇస్తోంది. ఐసీఐసీఐ బ్యాంకులో చూస్తే వడ్డీ రేట్లు 6 నెలల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై మాత్రం 4.75 శాతం నుంచి 6 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.70 శాతం నుంచి 7.10 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల డిపాజిట్లపై 7-7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఐదేళ్ల కంటే ఎక్కువ టెన్యూర్ డిపాజట్లపై ఐసీఐసీఐ బ్యాంక్.. 6.9 శాతం నుంచి 7 శాతం వరకు ఇస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 6 నెలల నుంచి ఏడాది టెన్యూర్ ఉన్న లపై 4.50 శాతం నుంచి 6 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సంవత్సరం నుంచి 2 ఏళ్ల కాల పరిమితి ఉన్న డిపాజిట్స్‌పై మాత్రం 6.60 శాతం నుంచి 7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఇక 2 సంవత్సరాల నుంచి మూడేళ్ల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 7-7.15 శాతం ఇస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లు చేసే వారికి 6 నుంచి 6.25 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్లపై 6.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ వస్తోంది. ఇక రెండేళ్ల నుంచి మూడేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.80- 7 శాతం వడ్డీ వస్తోంది. ఐదేళ్లు పైబడిన టెన్యూర్డ్ డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

# దిగ్గజ బ్యాంక్ గుడ్‌న్యూస్..



దేశంలో 85 ఏళ్ల చరిత్ర కలిగిన దిగ్గజ బ్యాంక్ తమ కస్టమర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. రూ.2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు తెలిపింది. అందులో ఆ స్పెషల్ స్కీమ్ వడ్డీ రేటు పెంచింది. కొత్త రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. 5 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రైవేట్ రంగ బ్యాంకు జమ్మూ కాశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ. 2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు ప్రకటించింది. అందులో 555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ వడ్డీ రేట్లను 40 బెసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు తెలిపింది. ఈ సవరించిన వడ్డీ రేట్లు నవంబర్ 11, 2023 నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది. ఈ బ్యాంకు 1938 వ సంవత్సరంలో ప్రారంభమైంది.

555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్..

జమ్మూకశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్ల కోసం 555 రోజుల స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ అందిస్తోంది. తాజాగా ఈ స్పెషల్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లను 40 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం డొమెస్టిక్, ఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఓ కస్టమర్లకు 7.10 శాతంగా ఉన్న వడ్డీ రేట్లను 7.50 శాతానికి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 8 శాతం వడ్డీ రేట్లను అందిస్తోంది. జమ్మూకశ్మీర్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు.. 7 రోజుల నుంచి 45 రోజుల వరకు టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లపై 4. 60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.91 రోజుల నుంచి 180 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4. 75 శాతం వడ్డీ అందిస్తుంది.181 రోజుల నుంచి 270 రోజుల డిపాజిట్లపై 5.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.222 రోజుల కాలపరిమితి కలిగిన ఫిక్స్ డిపాజిట్లపై బ్యాంకు 6. 30 శాతం వడ్డీ రేటు ఇస్తోంది.271 రోజుల నుంచి 332 రోజుల డిపాజిట్లపై బ్యాంకు 6. 00 శాతం వడ్డీ రేటు కల్పిస్తోంది.333 రోజుల టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.334 రోజుల నుంచి ఒక ఏడాది లోపు డిపాజిట్లపై 6. 00 శాతం వడ్డీ అందిస్తుంది.ఒక ఏడాది నుంచి 554 రోజుల వరకు డిపాజిట్లపై బ్యాంకు 7.10 శాతం వడ్డీ అందిస్తోంది. 555 రోజుల కాల పరిమితి కలిగిన డిపాజిట్లపై 7. 50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 556 రోజుల నుంచి రెండు ఏళ్లలోపు డిపాజిట్లపై బ్యాంకు 7. 10 శాతం వడ్డీ కల్పిస్తోంది. 2 ఏళ్ల నుంచి 3

# సహారా గ్రూప్ చీఫ్ మృతి..



సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణానంతరం ప్రధానంగా సెబీ వద్ద ఉన్న రూ.25 వేల కోట్ల నగదు ఫోకస్‌లోకి వచ్చింది. సహారా గ్రూప్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ సుబ్రతా రాయ్ కన్నుమూశారు. 75 ఏళ్ల ఆయన గుండెపోటు రావడంతో మంగళవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచినట్లు సహారా గ్రూప్ ప్రకటన చేసింది. అయితే, ఇప్పుడు ఓ అంశం తెరపైకి వచ్చింది. అదే సెబీ వద్ద పంపిణీ చేయకుండా ఉన్న రూ.25 వేల కోట్ల నిధులు అంశం వెలుగులోకి వచ్చింది. ఆ డబ్బులు సహారా ఇన్వెస్టర్లకు పంపిణీ చేస్తారా? సుబ్రతా రాయ్ మృతి నేపథ్యంలో ఏం జరగనుంది? అనేది ప్రస్తుతం చర్చకు దారి తీసింది. ఆ వివరాలు ఓసారి పరిశీలించే ప్రయత్నం చేద్దాం. సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణానంతరం క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఖాతాల ఉన్న పంపిణీ చేయని ఫండ్స్ రూ.25 వేల కోట్లు ప్రస్తుతం ఫోకస్ లోకి వచ్చాయి. ఆయన పోంజీ స్కీమ్‌లతో నిబంధనలు అతిక్రమించినట్లు నియంత్రణ, చట్టపరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2011లో క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ.. రెండు సహారా గ్రూప్ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అందులో సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్, సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు ఉన్నాయి. బాండ్ల ద్వారా సుమారు 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల ద్వారా సేకరించిన డబ్బులను రిఫండ్ చేయాలని ఆదేశించింది సెబీ. తమ రూల్స్, రెగ్యులేషన్స్‌ను అతిక్రమించినట్లు గుర్తించిన క్రమంలో ఈ ఆదేశాలు జారీ చేసింది సెబీ. దీర్ఘకాలం పాటు ఈ అంశంపై పోరాటం చేశారు సహారా చీఫ్ సుబ్రతా రాయ్. అయితే, సుప్రీం కోర్టులో ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. ఆగస్టు 31, 2012న సెబీ ఆదేశాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సహారాకు చెందిన ఆ రెండు సంస్థలు ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసిన డబ్బులను 15 శాతం వడ్డీ రేటుతో తిరిగి చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే, 95 శాతానికిపైగా ఇన్వెస్టర్లకు నేరుగా రిఫండ్ చేసినట్లు గ్రూప్ వెల్లడించింది. అయినప్పటికీ పెట్టుబడిదారులకు తదుపరి రిఫండ్ కోసం సెబీ వద్ద దాదాపు రూ.24 వేల కోట్లు డిపాజిట్ చేయాల్సిందిగా సుప్రీం కోర్టు తెలిపింది. 11 ఏళ్ల తర్వాత సుమారు రూ.138.07 కోట్లు రీఫండ్ చేసినట్లు సమాచారం. మరోవైపు.. సెబీ ప్రత్యేకంగా తెరిచిన బ్యాంక్ ఖాతాలో రూ.24 వేల కోట్లు జమ చేయగా.. ఇప్పుడు అవి రూ.25 వేల కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. సెబీ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2023 నాటికి 19,650 దరఖాస్తులు వచ్చాయి. అందులో 17,526 దరఖాస్తులకు సంబందించి రూ. 138.07 కోట్లు రిఫండ్ చేసింది. అందులో వడ్డీ రూ.67.98 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. మిగిలిన దరఖాస్తుల కు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో వాటిని తిరస్కరించినట్లు తెలిపింది. ప్రస్తుతం సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మృతి చెందిన క్రమంలో మరోసారి ఆ రూ.25 వేల కోట్లు ఫోకస్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం సెబీ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందని వేచి చూడాల్సిందే.

# పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయ్..

పీఎం కిసాన్ నిధుల్ని ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. నవంబర్ 15న ఝార్ఖండ్ పర్యటనలో ఉన్న ప్రధాని.. 15వ విడత డబ్బుల్ని రైతుల అకౌంట్లలో వేశారు. మొత్తం 8 కోట్ల మందికిపైగా అర్హులైన రైతుల ఖాతాల్లోకి రూ. 18 వేల కోట్లకుపైగా నగదు జమ అయింది. ఈ స్కీం కింద 15వ విడతలో భాగంగా ఒక్కో రైతు అకౌంట్లోకి రూ. 2 వేలు వచ్చి చేరాయి. పీఎం కిసాన్ అధికారిక పోర్టల్ ప్రకారం.. పీఎం కిసాన్ రిజిస్టర్డ్ రైతులు ఇ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి. పీఎం కిసాన్ పోర్టల్‌లో ఈ ఓటీపీ బేస్డ్ ఇకేవైసీ అందుబాటులో ఉంది. బయోమెట్రిక్ బేస్డ్ ఇ-కేవైసీ కోసం అయితే కామన్ సర్వీస్ సెంటర్లను సందర్శించాలి. రైతుల సంక్షేమం కోసం.. పంట సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం.. దీనికింద అర్హులైన రైతులకు ఏటా పంటసాయం కింద రూ. 6 వేలు అందిస్తోంది. ప్రతి 4 నెలల కు ఓసారి రూ. 2 వేల చొప్పున ఇస్తోంది. ఈ డబ్బు లు నేరుగా రైతుల అకౌంట్లలో జమవుతాయి. ఇకేవైసీ పూర్తి చేసిన రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బు లు పడతాయని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. డబ్బులు పడకున్నా.. అసలు బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ పేరు ఉందో లేదో కూడా చెక్ చేసుకోవచ్చు. దీని కోసం పీఎం కిసాన్ పోర్టల్‌లో బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ రాష్ట్రం, జిల్లా, ఉప జిల్లా , బ్లాక్, విలేజ్ ఎంటర్ చేసి గెట్ రిపోర్ట్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ పేరు ఉందో లేదో తెలుస్తోంది.

# సెకెనుకి 150 సినిమాలు..

గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ అభివృద్ధిలో చైనా తనదైన ముద్ర వేస్తోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అమెరికా వంటి అగ్రరాజ్యాన్ని సైతం అధిగమించి ముందుకెళ్తోంది. తాజాగా, ఇంటర్నెట్ సేవలకు సంబంధించిన మరో సంచలనానికి తెరతీసింది డ్రాగన్. ఏకంగా ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆవిష్కరించి.. ఆశ్చర్యానికి గురిచేసింది. దీని వేగం 1.2 టెరా బైట్స్ కాగా.. ఇప్పటి వరకూ అమెరికాలో ఉన్న 5 జీ వేగం 400 గిగా బైట్లు. సాంకేతిక అభివృద్ధి విషయంలో చైనా మరో సంచలనా నికి తెరతీసింది. ప్రపంచంలోని అత్యంత వేగ వంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను చైనా సంస్థ లు సోమవారం ఆవిష్కరించాయి. సెకనుకు 1.2 టెరాబైట్ డేటాను ప్రసారం చేయగల సామర్థ్యం దీని సొంతమని సౌత్ చైనా మార్నిం గ్ పోస్ట్ కథనం పేర్కొంది. ఈ వేగం ప్రస్తుత ప్రధాన ఇంటర్నెట్ మార్గాల కంటే పది రెట్లు ఎక్కువని తెలిపింది.



ఈ ప్రాజెక్ట్‌ను సింఘువా విశ్వవిద్యాలయం, చైనా మొబైల్, హువాయ్ టెక్నాలజీస్, సెర్నెట్ కార్పొరేషన్ సంయుక్తంగా చేపట్టాయి. మొత్తం 3,000 కిలోమీటర్లకు పైగా విస్తరించిన ఈ నెట్‌వర్క్.. బీజింగ్, వుహాన్, గ్వాంగ్జూలను విస్తృతమైన ఆప్టికల్ ఫైబర్ కేబులింగ్ సిస్టమ్ ద్వారా అనుసంధానం చేస్తుంది. సెకనుకు 1.2 టెరాబైట్‌ల (1,200 గిగాబైట్‌లు) డేటాను ప్రసారం చేసే సామర్థ్యా న్ని కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లు సెకనుకు కేవలం 100 గిగాబైట్ల వేగంతో పనిచేస్తాయి. అమెరికా ఇటీవలే సెకనుకు 400 గిగాబైట్ల వేగంతో 5జీ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించింది. ముఖ్యంగా బీజింగ్-వుహాన్-గ్వాంగ్జూ కనెక్షన్ చైనా భవిష్యత్తు ఇంటర్నెట్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగం. దశాబ్దం పాటు కొనసాగిన కార్యాచరణ, జాతీయ చైనా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నెట్‌వర్క్ (సెర్నెట్) కృషికి ఫలితం ఇది. జులైలో యాక్టివ్ చేసిన ఈ ప్రాజెక్టును సోమవారం అధికారికంగా ప్రారంభించారు. నెట్‌వర్క్ అన్ని ఆపరేషనల్ పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసి, విశ్వసనీ యంగా పనిచేసినట్టు అధికారులు తెలిపారు. హువాయి టెక్నాలజీస్ వైస్-ప్రెసిడెంట్ వాంగ్ లీ మాట్లాడుతూ.. నెట్‌వర్క్ నిజంగా ఎంత వేగం గా ఉందో అర్థం చేసుకోవడానికి ఇదో ఉదా హరణ అని అన్నారు. 'ఇది కేవలం ఒక సెకను లో 150 హై-డెఫినిషన్ ఫిల్మ్‌లకు సమానమైన డేటాను బదిలీ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది' అని వివరించారు. 'సూపర్‌ఫాస్ట్ లైన్ విజయవంతమైన ఆపరేషన్ మాత్రమే కాదు, చైనాకు ఇంకా వేగవంతమైన ఇంటర్నెట్‌ను నిర్మించడానికి అధునాతన సాంకేతికతను కూడా అందిస్తుంది'అని చైనీస్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన ఎఫ్ఐటీఐ ప్రాజెక్ట్ లీడర్ వు జియాన్‌పింగ్ వ్యాఖ్యానించారు. సింఘువా యూనివర్సిటీకి చెందిన జు మింగ్‌వీ దీనిని సూపర్‌ఫాస్ట్ రైలు ట్రాక్‌తో పోల్చారు. అదే స్థాయిలో డేటాను తీసుకువెళ్లేందుకు 10 సాధారణ ట్రాక్‌ల అవసరాన్ని ఇది భర్తీ చేస్తుందని, ఫలితంగా మరింత ఖర్చుతో కూడుకున్న, నిర్వహించదగిన వ్యవస్థ ఏర్పడుతుందని వివరించారు. దీనికి అవసరమైన సిస్టమ్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్నీ దేశీయంగా తయారుచేసినట్టు ఆయన వెల్లడించారు.

# నా బ్లడ్‌తో మా నాన్న వయసు తగ్గిపోయింది



భూమిపై పుట్టిన ప్రతి జీవీ గిట్టక మానదు.. ఎంతటి వాళ్లైనా మరణాన్ని తప్పించుకోలేరు. కానీ, అందుబాటులోకి వచ్చిన ఆధునిక శాస్త్ర సాంకేతిత, వైద్యం ద్వారా వయసురీత్యా శరీరంలో వచ్చే మార్పులను మాత్రం తప్పించుకోవచ్చని చెబుతున్నారు. వయసు పెరుగుతున్నా కొద్దీ తమ శరీరంలో చోటుచేసుకునే మార్పులపై చాలా మంది నిరాశకు గురవుతారు. ఈ నిరుత్సాహాన్ని తగ్గించేందుకు సరికొత్త టెక్నాలజీ పుట్టుకొచ్చింది దీని ద్వారా ఆరోగ్యకరంగా, ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

అమెరికాకు చెందిన వ్యాపారవేత్త బ్రెయిన్ జాన్సన్ జన్యుపరమైన చికిత్సతో తన వయసు తగ్గించుకోడానికి ఏడాదికి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ చికిత్స వల్ల తన వయసు మాత్రమే కాకుండా అతడి తండ్రి వయసు కూడా తగ్గిపోయిందని చెప్పాడు. తన రక్తాన్ని ఎక్కించుకున్న తన తండ్రి వయసు 25 ఏళ్లు తగ్గిపోయిందని ట్వీట్ చేశాడు. తన ఒంటి నుంచి తీసిన లీటరు ప్లాస్మాను 71 ఏళ్ల వయసున్న తన తండ్రికి ఎక్కించడంతో ఆయన వయసు 46కు తగ్గిపోయిందని ట్విట్టర్‌లో వెల్లడించాడు. అయితే, ఈ ప్రక్రియలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని, ఫలితాల విషయంలో కొన్ని పరిమితులను గుర్తించినట్టు తెలిపారు. 'నా రక్తంలోని లీటరు ప్లాస్మాను స్వీకరించిన తర్వాత మా నాన్న (71 ఏళ్లు) వృద్ధాప్య వేగం 25 సంవత్సరాలకు సమానంగా తగ్గింది.. చికిత్స తీసుకున్నన ఆరు నెలల తర్వాత కూడా అదే స్థాయిలో ఉంది. అంటే ఏమిటి? మనం ఎంత పెద్దవారైతే అంత వేగంగా వృద్ధాప్యం వస్తుంది. నా ప్లాస్మాలో 1 లీటరు తీసుకున్న తర్వాత మా నాన్న 46 ఏళ్ల వయస్సుకు తగ్గిపోయారు.. గతంలో అతను 71 ఏళ్ల వయస్సు వృద్ధాప్యంలో ఉన్నాడు. నేను అతడి రక్తం పంచుకుపుట్టిన వ్యక్తిని' అని ట్వీట్ చేశారు. ఆయన వృద్ధాప్య రేటు తగ్గడానికి కారణం తన నుంచి తీసుకున్న లీటరు కంటే అతడి స్వంత ప్లాస్మాలోని 600 మిల్లీలీటర్లను తొలగించడం వల్ల కావచ్చునని కూడా అభిప్రాయపడ్డారు. కాగా, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వయసు తగ్గించేందుకు తాను తీసుకుంటున్న చికిత్సల గురించి బ్రెయిన్ వెల్లడించిన విషయం తెలిసిందే. చికిత్సలో భాగంగా రోజుకు 111 ఔషధాలను తీసుకుంటూ.. పురోగతిని ట్రాక్ చేయడానికి వివిధ ఆరోగ్య పర్యవేక్షణ పరికరాలను కూడా ఉపయోగిస్తున్నారు. తలపై ఎరుపు కాంతికి, మలం నమూనాలను సేకరించడానికి బేస్ బాల్ టోపీని ధరిస్తారు. అంతేకాదు, రాత్రివేళ అంగస్తంభనలను గమనించేందుకు పురుషాంగానికి చిన్న జెట్ ప్యాక్‌ను అమర్చి నిద్రపోతారు. తన మొత్తం శరీరాన్ని యాంటీ ఏజింగ్ అల్గారిథమ్‌కి మార్చడమే లక్ష్యమని జాన్సన్ చెప్పారు. ప్రస్తుతం ఆయన వయసు 46 ఏళ్లు కాగా.. అవయవాలు 18 ఏళ్ల యువకుడిలా పనిచేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉదయం 5 గంటల కల్లా నిద్రలేచే జాన్సన్.. 11 గంటలకే లంచ్ పూర్తిచేస్తారు. ఉదయం 6 నుంచి 11 గంటల మధ్య 2,250 క్యాలరీల ఆహారం తీసుకుంటారు. రాత్రి 8.30 గంటలకే నిద్రపోతారు. ఈ చికిత్స కోసం ఏకంగా 30 మంది వైద్యులను నియమించుకోవడం గమనార్హం.

# పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో ఆయుధాలు అమ్ముకుంటోందా..?

పాకిస్థాన్‌లో ప్రస్తుతం దారుణమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు రాజకీయంగా అస్థిరత ఏర్పడగా.. మరోవైపు.. ఆర్థిక సంక్షో భంతో తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ క్రమంలోనే ఆ దేశం గురించి సంచలన విషయం ఒకటి బయట పడింది. ఆర్థికంగా తీవ్రంగా కూరుకుపోయిన పాక్.. తమ వద్ద ఆయుధాలను బయటి దేశాలకు విక్రయించి.. డబ్బులు సమకూర్చుకుంటోందని కథనాలు వెలువడటం సంచలనంగా ఆర్థిక సంక్షోభం నుంచి బయటికి వచ్చేందుకు తమ వద్ద ఉన్న ఆయుధాలను విక్రయిస్తోందని పాక్ మీడియా పేర్కొనడం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాశంగా మారింది. ప్రస్తుతం రష్యా- ఉక్రెయిన్ మధ్య దాదాపు 2 ఏళ్లుగా సాగుతున్న యుద్ధం నేపథ్యంలో డబ్బులు సంపాదించుకు నేందుకు పాకిస్థాన్ ఉక్రెయిన్‌కు ఆయుధాలను అమ్ముకుంటోందని పేర్కొంది. ఈ ఆయుధా లను విక్రయించడంలో భాగంగా గత సంవత్సరం పాకిస్థాన్.. అమెరికాకు చెందిన 2 ప్రైవేట్ కంపెనీలతో ఆయుధ ఒప్పందాలు చేసుకుందని వెల్లడించింది. ఆ ఒప్పందం ద్వారా 364 మిలియన్ డాలర్లు అంటే మన భారత కరెన్సీలో రూ. 3 వేల కోట్లకు పైగా పాకిస్థాన్ సంపాదించినట్లు తెలుస్తుంది. రష్యాతో ఉక్రెయిన్ చేస్తున్న యుద్ధంలో భాగంగా ఉక్రెయిన్‌కు మందుగుండు సామగ్రిని సరఫరా చేయడం ద్వారా పాకిస్తాన్ ఈ రూ.3 వేల కోట్లను సంపాదించిందని పాక్ మీడియా తెలిపింది. అమెరికన్ ఫెడరల్ ప్రొక్యూర్‌మెంట్ డేటా సిస్టమ్ నుంచి వెల్లడైన ఈ ఒప్పందం వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన గ్లోబల్ మిలిటరీ, నార్త్రోప్ గ్రుమ్మన్ అనే రెండు కంపెనీలకు 155 ఎంఎం షెల్స్‌ను విక్ర యించేందుకు పాకిస్తాన్ ఒప్పందాలు చేసుకు ందని బీబీసీ ఉర్దూ ఒక కథ నాన్ని ప్రసారం చేసింది. అయితే డబ్బును సమకూర్చుకునేందుకు తాము ఆయుధాలను విక్రయించినట్లు వస్తున్న వార్తలు, కథనాలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్‌కు తాము ఎలాంటి మందుగుండు సామాగ్రిని అందించలేదని పాకిస్థాన్ స్పష్టం చేసింది. ఇక ఇదే విషయాన్ని ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ కార్యాలయం కూడా వెల్లడిం చింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని విక్రయించినట్లు వస్తున్న ఆరోపణ లను కొట్టిపారేసింది. ఈ మేరకు ఉక్రెయిన్, రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధంలో పాకిస్తాన్ రెండు దేశాల మధ్య తటస్థ విధానాన్ని కొనసాగిస్తోందని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు వారికి ఎలాంటి ఆయుధాలు గానీ.. మందుగుండు సామాగ్రిని కానీ అమ్ముకోలేదని స్పష్టం చేసింది. అయితే ఈ ఒప్పందాలు జరిగినట్లు చెబుతున్న సమయంలో పాకిస్థాన్‌లో ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ డెమోక్రటి క్ మూవ్‌మెంట్ పాలనలో జరిగాయని పేర్కొంది. అయితే గత సంవత్సరం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని



పాకిస్థాన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ ప్రభుత్వాన్ని.. పీఎండీ పార్టీ గద్దె దింపిందని తెలిపింది. 2022 ఫిబ్రవరి 24 వ తేదీన ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించిన సమయంలో అప్పుడు ప్రధానిగా ఉన్న ఇమ్రాన్ ఖాన్ రష్యాలో పర్యటించినట్లు పాక్ తెలిపింది. మరోవైపు.. బీబీసీ ఉర్దూ ఇచ్చిన నివేదిక ప్రకారం.. అమెరికా కేంద్రంగా పనిచేసే గ్లోబల్ మిలిటరీ కంపెనీకి 232 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.2 వేల కోట్ల విలువైన కాంట్రాక్టు లభించిందని తెలిపింది. ఇక నార్త్‌రోప్ గ్రుమ్మన్‌తో 131 మిలియన్ డాలర్లు అంటే రూ.వెయ్యి కోట్ల విలువైన మరో ఒప్పందంపై పాక్ సంతకం చేసిందని తెలుస్తోం ది. ఈ ఒప్పందాల గడువు అక్టోబర్ 2023 అంటే గత నెలతో ముగిసింద ని బీబీసీ ఉర్దూ నివేదికలో వెల్లడైంది. నూర్ ఖాన్ ఎయిర్ బేస్ నుంచి ఐదుసార్లు రావల్పిండిలో ల్యాండ్ అయిన బ్రిటిష్ మిలటరీ కార్గో విమానంలో ఆ ఆయుధాలను సరఫరా చేశారని ఈ నివేదికలో ఆరోపణలు ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పాకిస్థాన్ ఆయుధాల ఎగుమతులు 3 వేల శాతం పెరిగాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ డేటా కూడా ప్రకటించిందని బీబీసీ ఉర్దూ సాక్ష్యాలను కూడా వెల్లడించింది. పాకిస్తాన్ 2021-22లో 13 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.100 కోట్ల విలువైన ఆయుధాలను ఎగుమతి చేయగా.. 2022-23 లో 415 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.3500 కోట్లకు చేరుకున్నాయని పేర్కొంది.









# ఫ్రెండ్స్‌లా ఎలా ఉండాలో చెప్పిన అత్తలు..!

చాలామంది అత్తాకోడళ్ల మధ్య.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. కోడలు తన కొడుకును ఎక్కడ కొంగున కట్టేసుకుంటుందనే భయం అత్తది, అత్తగా తనపై పెత్తనం చెలాయిస్తుందన్న ఆందోళన కోడలిది. వీళ్లిద్దరి మధ్య ఎప్పుడూ కోల్డ్ వార్ జరుగుతూనే ఉంటుంది. కొందరి ఇళ్లల్లో ఈ ఇద్దరి మధ్య పెద్ద.. పెద్ద యుద్ధాలే జరిగిపోతాయ్. కష్టమైన, క్లిష్టమైన కోడళ్లతో ఎలా మెలగాలో.. అత్తలు మనతో పంచుకున్నారు.

వేరేగా ఉండమన్నా.. నా కొడుకుది లవ్ మ్యారేజ్. అతను వేరే కులానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు.. కాబట్టి మా సిద్ధాంతాలు, సంస్కృతులు చాలా భిన్నంగా ఉంటాయి. నేను, నా కొడలిని కూతురుగానే భావించాను.. ఎందుకంటే నాకు ఇద్దరు కొడుకులు, నాకు అమ్మాయిలు లేరు. మా ఇంటికి ఒక అమ్మాయి రావడం చాలా సంతోషంగా అనిపించింది. కానీ నాకు స్వార్థపూరిత, ఇమ్‌మెచ్యూర్ కోడలు దొరికిందని కొన్ని రోజుల్లోనే అర్థమైంది. తన చాలా తప్పులు చేసేది, అవి తప్పులని మా అబ్బాయికి కూడా తెలుసు. కానీ, తనను ఏమి అనేవాడు కాదు. ఒక రోజు నాకు, మా కోడలికి పెద్ద గొడవ జరిగింది. ఆ గొడవ ఎంతకు దారి తీసిందంటే.. మా అబ్బాయిని వేరేగా ఉండమని చెప్పేంతగా. తనను వేరే కాపురం వెళ్లమనడం చాలా బాధగా అనిపించింది. కానీ ఇది ఒక్కటే మార్గం. ఇప్పటికి 7 సంవత్సరాలు గడిచాయి. మా అబ్బాయి పెళ్లి అయ్యి 7 ఏళ్లు అయింది. ఇప్పుడు మేము చాలా ఫ్రెండ్లీగా ఉంటున్నాం.

టిట్ ఫర్ టాట్.. మొదట్లో నా కోడలు, నేను చాలా ఫ్రెండ్లీగా ఉండేవాళ్లం. తను నాతో చాలా మంచిగా ప్రవర్తించేది.. రాను రాను తన అసలు రంగు





చూపించడం మొదలుపెట్టింది. మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు.. దీంతో నేను తను ఎలా యాక్ట్ చేస్తుందో, నేను అలాగే నటించడం స్టార్ట్ చేసేతత. రెండు వారాల తర్వతా.. తను తిరిగి ట్రాక్‌లోకి వచ్చింది

**మా అబ్బాయి ఇంట్లో లేనప్పుడు వింతగా ప్రవర్తించేది. తను నన్ను నా భర్తను మా ఇంటికి కొంతదూరంలో ఉన్న మా చిన్న ఫ్లాట్‌కు పంపించేయాలని అనుకుంటుందని నేను గ్రహించాను. తను ఈ విషయం డైరెక్ట్‌గా మాకు చెప్పి ఉంటే నేను కచ్చితంగా ఒప్పుకునే దాన్ని, మా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వడం నాకు ఇష్టమే. కానీ, తన ప్రవర్తన నాకు నచ్చలేదు..**

కూతురిలా చూసుకోవాలి.. కోడలితో అంత ఈజీ కాదని నా ఫ్రెండ్స్ నన్ను హెచ్చరించే వాళ్లు. కానీ, నేను కోడలితో చాలా సంతోషంగా ఉన్నాను. నా కోడలిని నేను కూతురిలా చూసుకుంటా, తను కూడా నాతో ఫ్రెండ్లీగా ఉంటుంది. తను మాతో చాలా హ్యాపీగా ఉంటుంది. చిన్నచిన్న తగాదాలను, సమస్యలను వెంటనే పరిష్కరిస్తుంది. ఇంటి ఆనందానికి సంబంధించిన అంశాలను చూసుకుంటుంది.

తప్పుగా అర్థం చేసుకున్నా.. నా కోడలు ఇంటికి వచ్చిన తర్వాత మా అమ్మాయి, నా భర్త, మా మామగారు కూడా తన పార్టీకి మారిపోయారు. ఆమె ఏమి చేసినా తెగ పొగిడేవారు, తన వంటను ఎంతో మెచ్చుకునేవారు.. నా వంట కంటే కూడా బాగుందని పొగడ్తలతో ముంచేసేవారు. నాక చాలా అసూయగా అనిపించింది. రెండుమూడేళ్లు నేను ఆమెను అసహ్యించుకున్నాను. ఆ తర్వాత.. నా తప్పు నాకు తెలిసొచ్చింది. నేను ఆమెతో పోటీ పడటం మానేయాలని నిర్ణయించుకున్నాను. ఈ మార్పు మా బంధాన్ని బలపరిచింది. నా ఒత్తిడి దూరం అయ్యింది, నేను రిలాక్స్ అయ్యాను. ఇప్పుడు మేమిద్దరం తల్లీకూతుర్లులా మారిపోయాం.

కౌన్సెలింగ్ వెళ్లాం.. మొదట్లో నాకు, నా కోడలికి అంతగా పడేది కాదు. నాకు ఇంట్లో నెగిటివిటీ ఉండటం ఇష్టం ఉండదు. నేను సమస్య పరిష్కారం కోసం గూగుల్ చేశాను. నేను ఆమెతో కలిసి కౌన్సెలింగ్‌కి వెళ్లాలని నిర్ణయించుకున్నాను. దీనికి ఆమె కూడా ఒప్పుకుంది. మేమిద్దరం కలిసి కౌన్సెలింగ్ సెషన్‌లకు వెళ్లాం. ఇప్పుడు మా మధ్య బంధం చాలా అందంగా మారింది. మా మధ్య అపార్థాలు తొలగాయి. ఇప్పుడు నేను, నా కోడలు చాలా హ్యాపీగా ఉంటున్నాం.

# జలుబు, ఫ్లూ తగ్గించే.. యోగాసనాలు ఇవే..!










వానాకాలం అంటే చాలా మంది ఇష్టపడుతూ ఉంటారు. అయితే, వర్షాకాలం వ్యాధుల కాలం అంటుంటారు. ఈ సీజన్‌లో అనారోగ్యాలూ ఎక్కువగా ఇబ్బంది పెడుతూ ఉంటాయి. వర్షాకాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ వంటి సమస్యలతో చాలా మంది బాధపడుతుంటారు. నిజానికి, ఈ కాలంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీంతో అనారోగ్యాల ఎక్కువగా ఎటాక్ చేస్తూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం పొందడానికి హెర్బల్ డ్రింక్స్ తీసుకోవడం, ఎసెన్షియల్ ఆయిల్స్ వాసన పీల్చడం, సూప్స్ తాగడం వంటి ఇంటి చిట్కాలను ఫాలో అవుతూ ఉంటాయి. జలుబు, ఫ్లూ నుంచి త్వరగా బయటపడటానికి యోగాసనాలు ఎఫెక్టివ్‌గా సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. బాలాసనం వేయడానికి ముందుగా చాప మీద మోకాళ్లపై కూర్చోవాలి. ఆ తర్వాత పాదాలపై పిరుదులు ఆనించి కూర్చోవాలి. దీన్ని వజ్రాసనం అంటారు. తరువాత నుదురు భాగం నేలకు తగిలేలా ముందుకు వంగాలి. తర్వాత రెండు చేతులను ముందుకు పూర్తిగా చాపాలి. అలా ఉండి నెమ్మదిగా శ్వాస తీసుకోవడం, వదలడం చేయాలి. శరీరాన్ని పూర్తిగా విశ్రాంతి తీసుకోనివ్వాలి. శ్వాస మీద ఏకాగ్రత పెట్టి, శరీరం, మనస్సు ఫ్రీ చేసుకోవాలి. ఈ భంగిమలో కనీసం 30 సెకన్ల పాటు ఉండాలి.

ఉష్ట్రాసనం.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా.. మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. కనీసం 20 క్షణాలు ఉండగలిగితే మంచిది. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి. హలాసనం.. హలాసనం వేయడానికి ముందుగా మ్యాట్‌పై పడుకుని నేలపై చేతులను సమాంతరంగా చాపాలి. ఇప్పుడు నడుము కింది భాగాన్ని మెల్లిగా పైకి లేపుతూ తలకు పై భాగంలో కాళ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. ఈ భంగిమలో కనీసం 10 సెకన్లు ఉండి.. సాధారణ స్థితికి రండి. భుజంగాసనం.. భుజంగాసనం వేయడానికి ముందుగా.. బోర్లా పడుకొని శరీరం మొత్తాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. రెండు పాదాల వేళ్లు, మడమలు తాకేలా చూసుకోవాలి. అరచేతులను ఛాతీ పక్కలకు తీసుకొచ్చి, నేలకు ఆనించాలి. శ్వాసను తీసుకుంటూ నెమ్మదిగా తల, ఛాతీని పైకి లేపాలి. మోచేతులు నేలకు ఆని ఉండేలా చూసుకోవాలి. కొద్దిసేపయ్యాక శ్వాసను వదులుతూ తిరిగి మామూలు స్థితికి రావాలి.

# కాఫీ ఇలా తాగితే బరువు తగ్గుతారట..








బరువు తగ్గడానికి చాలామంది ట్రై చేస్తారు. కానీ, హెల్దీ వేలో ఉంటే ఇంకా బావుంటుంది. అలాంటి ఓ హెల్దీ వెయిట్‌లాస్ డ్రింక్ చూద్దాం.బటర్ కాఫీ, బుల్లెట్ ప్రూఫ్ కాఫీలు. వెయిట్‌లాస్ డ్రింక్స్‌లో ఇవి ఒకటి. ఇలాంటి డ్రింక్స్ మీరు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలాంటి డ్రింక్స్‌లోబ్రకోలీ కాఫీ కూడా ఒకటి. దీనిని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారట. మరి ఇది ఎలా తయారుచేస్తారు..

బ్రకోలీలో పోషకాలు.. బ్రకోలీలో ఫైబర్, విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో పీచుపదార్థం బాడీలోని కొవ్వుని కరిగించి బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనిని కాఫీ రూపంలో తీసుకోవచ్చు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, సోడియం, పొటాషియం, కార్బోహైడ్రేట్స్, ఫైబర్స్, ప్రొటీన్, కాల్షియం, ఐరన్‌లు ఉంటాయి. బెనిఫిట్స్..

బ్రోకలీలోని కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. ఇందులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండడం వల్ల బరువు తగ్గడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలని తగ్గించి మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో ఉండే యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్‌ని తగ్గిస్తుంది. బ్రకోలీని గుండె జబ్బులు, క్యాన్సర్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

డ్రైఫ్రూట్స్ తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయని అందరికీ తెలుసు. డ్రైఫ్రూట్స్ తినడం వల్ల కలిగే బెనిఫిట్స్‌తో వాటిని



# నానబెట్టి తింటే సమస్యలు దూరం







తీసుకుంటారు. ఫిగ్స్‌ని తీసుకోవడం వల్ల చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. ఈ పండ్లలో మనకి అవసమయ్యే ప్రత్యేక పోషకాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. అవేంటంటే..

సంతానోత్పత్తి.. ఇక స్త్రీలలో సంతానోత్పత్తిని పెంచడంలోనూ అంజీర్ హెల్ప్ చేస్తుంది. మెనోపాజ్ తర్వాత ఎదురయ్యే చాలా సమస్యల్ని దూరం చేయడంలో అంజీర్ పండ్లు హెల్ప్ చేస్తాయి. ఇందులో జింక్, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. అలాగే నానబెట్టిన అంజీర్ పండ్లని తినడం వల్ల హార్మోన్ల మార్పులకి చాలా మంచిది.


మలబద్ధకం.. మలబద్ధకం నుంచి రిలీఫ్ పొందడంలో ఫిగ్స్ హెల్ప్ చేస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన అంజీర్ పండ్లని తీసుకుని ఆ నీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం దూరమవుతుంది. ఫిగ్స్‌లోని ఫైబర్ మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. అంతే కాదు, వీటిని తీసుకోవడం వల్ల అజీర్ణం కూడా దూరమవుతుంది.


షుగర్ కంట్రోల్.. అంజీర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. పొటాషియం బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్‌ని నియంత్రించడంలో హెల్ప్ చేస్తుంది. అంతేకాదు, ఇందులోని ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్, ఫినాల్ గుండె ఆరోగ్యానికి మంచిది.

చర్మానికి మంచిది.. అంజీర పండ్లని నానబెట్టి ఉదయాన్నే తిని, ఆ నీటిని తాగితే బాడీలోని టాక్సిన్స్ దూరమవుతాయి. ఇది చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. మన చర్మ సమస్యల్ని చాలా వరకూ దూరం చేస్తుంది. దీంతో మీ అందం పెరుగుతుంది. బరువు తగ్గడానికి.. చాలా మంది బరువు తగ్గడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. అలాంటి వారు ఈ పండ్లని తినడం మంచిది. ఫైబర్ పుష్కలంగా ఉండే అంజీర్ పండ్లని తినడం వల్ల బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. అయితే, సరైన మోతాదులో తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం కూడా ఉంది.

# ఫోన్ ఎక్కువగా వాడుతున్నారా..?







ప్రపంచ జనాభాతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెల్‌ఫోన్‌ల సంఖ్యే ఎక్కువంట. అంతలా పెరిగిపోయింది ఫోన్ వాడకం. ఫోన్ వచ్చిన కొత్తలో.. కేవలం మాట్లాడుకోవడం కోసమే వాడేవారు. మరి ఇప్పుడు.. బ్యాంక్ లవాదేవీలు, షాపింగ్, సినిమాలు చూడటం, ఫోటోలు, వీడియోలు తీయడం ఇలా దాదాపు అన్ని పనులు ఫోన్‌తోనే జరిగిపోతున్నాయి. అయితే చాలామందికి ఫోన్ వాడకంలో కంట్రోల్‌లో ఉండదు. పొద్దున లేచింది మొదలు.. రాత్రి పడుకునే వరకూ ఫోన్ వాడుతూనే ఉంటారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే పక్కన ఉన్నవారితో అవసరమే ఉండదు. అసలు చుట్టూ ఏం జరుగుతుందో కూడా పట్టించుకోరు. ఇలా విచ్చలవిడిగా ఫోన్ వాడితే.. అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కళ్లు అలసిపోతాయ్.. ఫోన్ ముందేసుకుని.. గంటల గంటలు గడిపేతే.. కళ్లు అలసిపోతాయ్. అదే పనిగా డిజిటల్ స్క్రీన్ చూడటం వల్ల కళ్లు పొడిబారడం, అస్పష్టమైన దృష్టి, తలనొప్పి, అలసట వంటి లక్షణాలకు దారితీస్తుంది. ఫోన్ అతిగా వాడితే.. దృష్టి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

ఫోన్ పక్కన పెట్టుకుని పడుకుంటున్నారా.. అయితే వెరీ రిస్క్..

నిద్రలేమి.. ఫోన్ అతిగా వాడితే.. నిద్రలేమి సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. రాత్రి పడుకునేటప్పుడు ఫోన్ చూస్తే మొబైల్ స్క్రీన్ నుంచి వచ్చే బ్లూలైట్ మెలటోనిన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. ఈ హార్మోన్ నిద్ర రావటంలో సహాయపడుతుంది. కాంతి ఎక్కువసేపు కంటిపై పడటం వల్ల నిద్రలేమి సమస్య ఎదురవుతుంది. నిద్రలేమి అనేక తీవ్ర అనారోగ్యాలకు దారితీస్తుంది.

మెడ, వెన్నునొప్పి..రోజంతా ఫోన్ వాడితే.. మెడ, వెన్నెముక ఎక్కువ సేపు వంగే ఉంటాయి. ఇది దీర్ఘకాలిక వెన్నెముక సమస్యలతో పాటు మెడ, వెన్నునొప్పికి కారణమవుతుంది.

సెల్‌ఫోన్ ఎల్బో.. చేతిలో సెల్‌ఫోన్‌ను వాడుతుంటే సెల్‌ఫోన్ ఎల్బో వచ్చే అవకాశం ఉంది. సెల్‌ఫోన్ మాట్లాడేటప్పుడు చేతిని మలుస్తూ ఉంటారు. ఎక్కువగా వాడినప్పుడు కూడా చేతిని ఒకే కోణంలో ఉంచుతుంటారు. దీని వల్ల మోచేయి దగ్గర ఉండే అల్నార్ నరం ఒత్తిడికి గురౌతుంది. దీంతో చేతికి తిమ్మిర్లు వస్తుంటాయి. మణికట్టు నుంచి మొదలు మోచేయి వరకూ నరం నొప్పి వస్తుంది. దీని నుంచి తప్పించుకోవాలంటే ఫోన్ మాట్లాడేటప్పుడు ఎక్కువ సమయం ఒకే చేతితో పట్టుకోకూడదు.

వేళ్ల నొప్పి.. ఫోన్‌లో ఎక్కువసేపు టైప్ చేయడం, స్వైప్ చేయడం, పట్టుకోవడం వల్ల మన మణికట్టు, వేళ్లు, బ్రొటనవేళ్లలో స్నాయువు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ వంటి రిపీట్ స్ట్రెయిన్ ఇంజరీస్ ఏర్పడవచ్చు.

మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది.. పొద్దునే లేచింది మొదలు వివిధ సమాచారం కోసం వెతకటం, వాట్సప్‌లో మేసేజ్‌లు ఇలాంటివి ఫోన్‌లో వెతుకుతూ ఉంటారు. ఈ ప్రభావం మానసిక స్థితిపైనా ప్రతికూలంగా ఉంటుందని అధ్యయనాలు చెప్తున్నాయి. ఇది ఒత్తిడి, ఆందోళన, (తప్పిపోతాననే భయం) వంటి సమస్యలు ఎదురవుతాయి. మనల్ని మనం ఇతరులతో పోల్చుకోవడం, నిరంతరం ప్లగ్ ఇన్ చేయడం మన మానసిక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**శ్రీకాకుళం విమెన్స్ కాలేజీలో అదనపు గదులకు ప్రారంభం**

**విద్యార్థులతో ముచ్చటించిన కేంద్రమంత్రి రామ్మోహన్**

**శ్రీకాకుళం:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు. అందుకు వారికి తన సహకారం ఉంటుందని అన్నారు. బుధవారం శ్రీకాకుళం పట్టణంలో ఉమెన్స్ కళాశాలలో అదనపు భవనాల ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో తన తల్లి కూడా చదివారని తెలిపారు. స్టేట్‌లో అధికంగా ఈ మహిళా కళాశాలలో విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. రూ. 99 లక్షలతో 5 అదనపు తరగతి గదులు నిర్మించామని తెలిపారు. పిల్లల మైండ్ అభివృద్ధి చెందాలంటే అందరూ ఆటలు ఆడాలని కేంద్రమంత్రి అన్నారు. కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల నుంచి కోరుకునేది ఒక్కటే అని.. యూత్ అంతా రాణించాలని ఆకాంక్షించారు. పిల్లలంతా పెద్ద పెద్ద లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పిల్లలంతా చదువు సమయంలో చదువు పైనే దృష్టి పెట్టాలని సూచించారు. వేదిక ఎదురుగా విద్యార్థులతో కలిసి నేలపైన కూర్చుని మరీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ముచ్చటించారు. అనంతరం కల్లేపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్రమంత్రి ప్రారంభించారు. కోతకు గురైన పెద్ద గనగల్లవానిపేట వద్ద సముద్ర తీరాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించారు.

# ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం**

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



అమరావతి: ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందని విమర్శించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డులు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేల టార్పాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

**సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు**

**ఆలయాల్లో శైవరాధన..కార్తీక దీపాల వెలిగింపు**





హైదరాబాద్/విజయవాడ: తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శాన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. యాదాద్రి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుండే అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేసారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝూరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేస్తున్నారు. ధర్మపురి,బాసర, కాళేశ్వరంల వద్ద గోదావరి స్నానాలకు భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం ఆలాయాల్లో దీపారాధాన చేపట్టారు.

# అభినందనలు కాదు.. ప్రోత్సాహం అందించండి !

మనదేశంలో క్రీడల్లో గెలిచాకనే అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతాయి. కానీ ఆడుకోవడానికి పాఠశాల స్థాయిలో లేదా కాలేజీ స్థాయిలో ప్రోత్సాహం మాత్రం అంతంత మాత్రమే. ఏ ప్రభుత్వం వచ్చినా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం అంటుందే తప్ప..ఆచరించి చూపడం లేదు. ఈ విధానం మారలి. క్రీడలకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వారికి అండగా నిలవాలి. క్రీడ ఏదైనా నేర్చుకునేం దుకు అవసరమైన వసతులు కల్పించాలి. అప్పుడే భారత్ ప్రపంచస్థాయిలో సగర్వంగా నిలబడగలుగు తుంది. క్రీడాకరులు అందుకు సిద్దంగా ఉన్నారు. ఇటీవలి మహిళా క్రికెట్ కప్ విజేతల ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ఇందులో ఆడిన వారంతా దేశం కోసం చెమటోడ్చారు. తాము పడ్డ కష్టాన్ని మరచిపోయి, దేశ కీర్తిపతాకను రెపరెపలాడించారు. ఈ క్రమంలో ఐదు దశాబ్దాల కలను భారత మహిళలు సాకారం చేశారు. ఆకాశమే హద్దుగా అద్భుత ప్రదర్శనతో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని అమ్మాయిల జట్టు ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. అడ్డంకులన్నీ అధిగమించి, బలమైన దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగులతో ఓడించడం ద్వారా భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. దీంతో దేశం గర్వించింది. అయితే దీని వెనక ఒక్కో అమ్మాయి వ్యథాభరిత జీవితం ఉంది. క్రికెట్‌లో తాము రాణించడానికి వ్యక్తిగతం గా ఎంతో శ్రమించారు. ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 1973లో మనదేశంలో మహిళా క్రికెట్ సంఘం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ పోటీల్లో భారత మహిళల ప్రస్థానం మొదలైంది. తొలితరం క్రికెటర్లు సొంత బ్యాటు, కిట్టు లేకపోయినా, జనరల్ బోగీల్లో ప్రయాణిస్తూ సొంత డబ్బులపైనో, చందాల పైనో ఆధారపడి దేశం తరపున ఆడారు. ఆ తరువాత స్పాన్సర్లు ముందుకు రావడం, 2005లో బిసిసిఐ పరిధిలోకి రావడం జరిగాయి. 2022లో పురుషుల, మహిళల జట్ల మధ్య వేతన సమానత్వాన్ని, మహిళల ప్రీమియర్ లీగ్‌ను ప్రవేశపెట్టడం,అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడే అవకాశం లభించడం, ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రావడం వంటి పరిణామాలతో మహిళల క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లాయి. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న కష్టనష్టాలు అన్నీ దేశం కోసమే అని చెప్పక తప్పదు. తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసమో లేదా డబ్బు సంపాదన కోసమో వారు ఆడలేదు. వారు భారత పతకాను ఎగరేయడం వెనక ఉన్న కష్టాలను తెలుసుకుని ప్రోత్సాహనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలి. అవసరమైతే కేంద్రమే క్రీడలకు సంబంధించి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి కష్టాలను అధిగమించేలా చేయాలి. ఇకపోతే వరుసగా రెండుసార్లు అండర్- 19 అమ్మాయిల జట్టు ప్రపంచకప్ నెగ్గడం, తాజాగా సీనియర్ జట్టు విజయం సాధించడం మహిళా క్రికెట్‌లో ఉజ్వల భవితకు పునాది. ప్రపంచకప్‌లో వరుసగా మూడు పరాజయాలతో డీలాపడిన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో అమోల్ మజుందార్ కోచ్‌గా, మెంటార్‌గా అందించిన ప్రోత్సాహం ఆటగాళ్లలో మానసిక దృఢత్వాన్ని తీసుకొచ్చింది. వన్డే ప్రపంచకప్ టైటిల్ కొట్టడం లో ఆటగాళ్ల పాత్ర ఎంత కీలకమో.. తెర వెనుక కోచ్ పాత్ర అంతకుమించి ఉంటుంది. క్రీడాకారిణుల ఫిట్‌నెస్, జట్టు ఎంపిక, కెప్టెన్, ఆటగాళ్లకు దిశా నిర్దేశం, డ్రింక్స్‌బ్రేక్ సమయంలో కెప్టెన్‌కు ఎత్తుగడలను చేరవేయడం.. ఇలా ప్రతి విభాగంలో కోచ్ పాత్ర మరువలేనిది. ఇందుకు నిదర్శనమే వన్డే ప్రపంచకప్‌ను సాధించిన వెంటనే టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పరిగెత్తుకొని వెళ్లి ఒక వ్యక్తి కాళ్లకు నమస్క రించి, ఆలింగనం చేసుకొని కన్నీళ్లు పెట్టుకోవడం. అతడు మరోవరో కాదు.. టీమిండియా హెడ్ కోచ్ అమోల్ మజుందార్. క్రికెటర్‌గా 21ఏళ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో ఏనాడూ జాతీయ జట్టుకు ఎంపకవ్వని ఆయన, ఇప్పుడు కోచ్‌గా మహిళా జట్టుకు దిశానిర్దేశం చేస్తున్న తీరు అభినందనీయం. ఈ విజయంలో అతనిదీ ప్రత్యేక పాత్ర అని చెప్పక తప్పదు. మజుందార్ దేశవాళీ క్రికెట్ ఆడే క్రమంలో భారత క్రికెట్ జట్టులో మరో సచిన్ అవుతాడని భావించారు. దేశవాళీ క్రికెట్లో ముంబయి తరఫున పరుగుల వరద పారించాడు. 'ది వాల్'గా పేరు తెచ్చుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 171 మ్యాచుల్లో 11,167పరుగులు చేశాడు. ఇందులో 30సెంచరీల, 60అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక 113 లిస్ట్-ఎ క్రికెట్ మ్యాచుల్లో 3,286 పరుగులు కొట్టాడు. 3సెంచరీలు, 26అర్ధసెంచరీలు చేశాడు. కానీ ఆయనకు ఒక్కసారి కూడా టీమిండియా తరఫున ఆడే అవకాశం దక్కలేదు. అయినా నిరుత్సాహానికి గురికాలేదు. భారత మహిళలజట్టుకు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాక తన పూర్వ వైభవాన్ని రంగరించి క్రీడాకారిణులను మెరికల్లా తీర్చిదిద్దాడు. దీంతో భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్ గెలవడంలో కోచ్‌గా కీలక పాత్ర పోషించాడు. భారత జట్టు కప్ గెలవడం వెనుక ఆయన కృషి, పట్టుదల ఎంత ఉందో అర్థం అవుతుంది. భారత జట్టుకు ఆడలేక పోయినప్పటికీ.. కోచ్‌గా తన కలను సాకారం చేసుకుని సంతృప్తిని పొందాడు. డిఫెండింగ్ ఛాంపియన్, అప్పటికే ఓసారి ఓడించిన ఆస్ట్రేలియా సెమీ ఫైనల్స్‌లో 338 రన్స్ చేయడంతో భారత్ ఓడిపోతుందని క్రీడా పండితులు అంచనా వేశారు. ప్రత్యర్థులంతా చుట్టుముడుతున్నా సహచరులు ఒక్కొక్కరు అవుటవుతున్నా అవరోధాల కు ఎదురొడ్డి ఆస్ట్రేలియాపై అజేయంగా 127 పరుగులుచేసి భారత్‌ను విజేతగా నిలపడంలో కీలక పాత్ర జెమిమా రోడ్రిగ్స్‌దే. 'ఐ వుడ్ లైక్ టు థాంక్ జీసస్' అన్న ఆమె మాటలను బట్టి ఆమె దైవబలంతో ముందుకు సాగారని గుర్తించాలి. కడపజిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల నల్లపురెడ్డి శ్రీచరణి లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా 9 మ్యాచ్‌లు ఆడి, 14 వికెట్లు తీయడం ద్వారా ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో నిలవడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లుసైతం ఆమె బౌలింగ్‌ను ఎదుర్కోవ దానికి ఆపసోపాలు పడటం ఆమె నైపుణ్యానికి నిదర్శనం. 22 వికెట్లతో మన దేశానికే చెందిన దీప్తిశర్మ మొదటిస్థానాన్ని దక్కించుకుని, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను సొంతం చేసుకుంది. అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన నిలిచింది. గ్రూప్ దశలో బ్యాటింగ్‌లో స్మృతీ మంధాన, ప్రతీకా రావల్, అమన్‌జోత్, రిచా ఘోష్, బౌలింగ్‌లో దీప్తి శర్మ, క్రాంతిగౌడ్, రేణుకాసింగ్ సత్తా చాటారు. ఫైనల్స్ లో షఫాలీ వర్మ సూపర్ ఇన్నింగ్స్, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో, హర్మన్ ప్రీత్‌కౌర్ కెప్టెన్సీ ఇలా అందరి సమిష్టి కృషే జగజ్జేతగా నిలిపింది. జట్టులోని చాలామంది దిగువ మధ్యతరగతివారే. శ్రీచరణి తండ్రి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో చిన్న ఉద్యోగి. గ్రామీణ నేపథ్యం నుంచి కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ ఎదిగారు. మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న రేణుక, పోలీస్ కానిస్టేబుల్ కుమార్తె క్రాంతిగౌడ్, తన తండ్రి చెక్కిన బ్యాట్‌తో కెరీర్ మొదలు పెట్టిన అమన్‌జోత్ లాంటి వారంతా అనేక కష్టాలను ఎదురొడ్డి నిలిచిన వారే. ఇన్ని కష్టాల మధ్య కుటుంబ సభ్యులు, కోచ్‌లు లేదా ఇంకెవరైనా ప్రోత్సాహంతో రాణిస్తున్నారే తప్ప ప్రభుత్వ తోడ్పాటు, ప్రోత్సాహం కరువవుతున్నాయి. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు, క్రీడాకారులు రాణించడానికి కావలసిన ప్రోత్సాహం ప్రభుత్వాల నుంచి రావాలి. వారిని రంగం మీద నిలిపి గెలుపుగుర్రాలుగా మలచాలి.

# డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

న్యూయార్క్:అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అగ్రరాజ్యం అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో భారతతి సంతతికి చెందిన వ్యక్తులు, డెమోక్రాట్లు తమ హవా కొనసాగించారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్, వర్జీనియాలో జరిగిన తాజా ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు విజయం సాధించారు.

న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. ఈ ఘనత సాధించిన తొలి ముస్లిం, భారత సంతతి, ఆఫ్రికన్ సంతతికి చెందిన తొలి మేయర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. 34 ఏండ్ల మమ్దానీ జూన్‌లో జరిగిన డెమోక్రాటిక్ ప్రైమరీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్ అభ్యర్థిగా నిలిచారు. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై మమ్దానీ విజయం సాధించారు. ఒక ఉన్నత కుటుంబం నుంచి స్వయం ప్రకటిత ప్రజాస్వామ్య సోషలిస్ట్ అయిన మమ్దానీ భారత సంతతికి చెందిన తల్లిదండ్రులకు ఉగాండాలో జన్మించాడు. ఏడేళ్ల నుంచి అమెరికాలో ఉంటున్నారు. 2018లో సహజ పౌరసత్వం పొందారు. మరోవైపు వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ రేసులో భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలుపొందారు. హాష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఇలా న్యూయార్క్ నగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ గెలిచి చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తులను చిత్తు చేస్తూ 34 ఏళ్ల జొహ్రాన్ మేయర్ గా విజయం సాధించారు. ఈ పదవి దక్కించుకున్న తొలి భారత-అమెరికన్ ముస్లిం ఈయనే. భారతీయ మూలాలున్న మమ్‌దానీ మరెవరో కాదు.. బాలీవుడ్ ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే. జొహ్రాన్ మమ్‌దానీ 1991 అక్టోబరులో ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ భారత మూలాలున్న వ్యక్తులే కావడం విశేషం. తల్లి మీరా నాయర్ పంజాబీ హిందూ మహిళ. భారత దిగ్గజ దర్శకుల్లో ఆమె ఒకరు. 'సలామ్ బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి ప్రముఖ చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తండ్రి మహ్మద్ మమ్‌దానీ గుజరాతీ ముస్లిం. బాంబేలో జన్మించిన మహ్మద్ మమ్‌దానీ ఆ తర్వాత ఉగాండాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఈయన విద్యావేత్త. జొహ్రాన్ మమ్‌దానీకి ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు మారింది. ఆ తర్వాత రెండేళ్లకే న్యూయార్క్‌కు మకాం మార్చి అక్కడే స్థిరపడింది. సైన్స్, ఆఫ్రికన్ స్టడీస్‌లో జొహ్రాన్ మమ్‌దానీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. జొహ్రాన్ మమ్‌దానీ రాజకీయ విజయాల వెనుక తల్లిదండ్రుల పాత్రే ఎక్కువ. ముఖ్యంగా తల్లి మీరా నాయర్ జీవితం నుంచే ఆయన ఎన్నో పాఠాలు నేర్చుకున్నారు. నాలుగు దశాబ్దాల తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. సంప్రదాయ వాద, మూస సిద్దాంతాలను సవాల్ చేస్తూ ముందుకుసాగారు. తన జీవిత అనుభవాలను ఒక్కగానొక్క కొడుకు జొహ్రాన్‌కు పాఠాలుగా చెప్పారు. 'మన కథలను తర్వాతి తరానికి మనం చెప్పకపోతే ఇంకెవరు చెబుతారు' అనేది ఆమె సిద్ధాంతం. ఆమె చెప్పిన కథలే జొహ్రాన్ రాజకీయ ప్రయాణానికి మూలస్తంభాలుగా నిలిచాయి. అణచివేతకు గళమెత్తాల్సిందే అనే నినాదంతో జొహ్రాన్ రాజకీయాల్లోకి వచ్చారు. 2020లో తొలిసారి న్యూయార్క్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు న్యూయార్క్ నగర మేయర్‌గా విజయం సాధించి మరో చరిత్ర సృష్టించారు. మమ్‌దానీ విజయం అధ్యక్షుడు ట్రంప్ పాలనకు గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఎన్నికల్లో ఆయనను అడ్డుకునేందుకు రిపబ్లికన్ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించ లేదు. రిపబ్లికన్ల విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే మమ్‌దానీ.. తన ప్రచారంలో పదునైన విమర్శలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. దీంతో ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. మమ్‌దానీ ఎన్నికల్లో గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ సాయం అందదని ఓ దశలో అధ్యక్షుడు హెచ్చరించారు కూడా..! యూదు వ్యతిరేకి అంటూ రిపబ్లికన్లు ఆయనపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వాటన్నింటికి ఎదురొడ్డి నిలిచిన మమ్‌దానీ.. ఓటర్ల దృష్టిని ఆకర్షించడం పైనే ప్రధానంగా దృష్టిపెట్టారు. ఉచితాలు, హామీలతో ప్రచారం చేశారు.



# థ్రిల్లర్ మూవీలో మీనాక్షి చౌదరి

ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు.
ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.




# రాజాసాబ్ సంక్రాంతికి రావడం పక్కా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాంతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ధి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్ధమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పుకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు
. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టనున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

# దుల్కర్ సల్మాన్.. కాంత మూవీ



మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు.ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

# పిఠాపురంలో.. అలా మొదలయ్యింది




తొలి చిత్రం 'ప్రేయసి రావే'తోనే దర్శకునిగా తన సత్తా చాటుకున్నారు మహేష్ చంద్ర అయోధ్య రామయ్య, చెప్పాలని వుంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమృతం, రెడ్ అలర్ట్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన రూపొందించిన చిత్రం 'పిఠాపురంలో'. 'అలా మొదలైంది' అనేది ఉపశీర్షిక. రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ తదితరులు ముఖ్య తారాగణంగా ఈ చిత్రం రూపొందింది. మహేష్ చంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్ఎం మురళి నిర్మిస్తున్నారు. షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. సందర్భంగా దర్శకుడు మహేష్‌చంద్ర మాట్లాడుతూ 'కుటుంబ భావోద్వేగాలు కలగలిసిన ప్రేమకథ ఇది. ఇందులో మూడు జంటల ప్రేమకథలు చూడొచ్చు. ముగ్గురు తండ్రుల పెంపకాల్లోని లోటుపాట్లనీ చూడొచ్చు. ప్రేక్షకులు ఏదో ఒకరకంగా ఈ కథతో కనెక్ట్ అవుతారు. ఈమధ్య కాలంలో 'పిఠాపురం' అనేది ఎంతలా మారుమోగిందో అందరికీ తెలిసిందే. ఆ పిఠాపురం నేపథ్యంలోనే సినిమా అంతా సాగుతుంది. పిఠాపురం పరిసర ప్రాంతాల్లో 28 రోజులు, హైదరాబాద్‌లో 15 రోజులు, గోవాలో 6 రోజులు చిత్రీకరణ జరిపాం. ఇందులో మొత్తం మూడు పాటలు ఉంటాయి. గోవాలో ఒక పాటను, హైదరాబాద్‌లో సెట్‌వేసి ఇంకో పాటను, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్‌లో మరో పాటను చిత్రీకరించాం. దర్శకునిగా నాకు జీవితాన్ని ప్రసాదించిన రామానాయుడు గారి స్ఫూర్తితో కథను నమ్మి, ఎక్కడా వేస్టేజ్ లేకుండా ఈ సినిమా తీశాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటిస్తాం' అని తెలిపారు.

# మెగా ఫీస్ట్ కి సిద్ధంగా ఉన్నారా..?



మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు నుంచి ఫస్ట్ సాంగ్ గా మీసాల పిల్ల రిలీజైంది. అనిల్ రావిపూడి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఎం.ఎస్.వి.జి సినిమాకు భీమ్స్ మ్యూజిక్ అందిస్తుండగా రిలీజైన ఫస్ట్ సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో ఎలా అయితే గోదారి గట్టుమీద సాంగ్ ఎలా సక్సెస్ అయ్యిందో మన శంకర వర ప్రసాద్ గారు కి ఈ సాంగ్ అంత బూస్టింగ్ ఇచ్చింది. ఇక నెక్స్ట్ సినిమా నుంచి సెకండ్ సాంగ్ రిలీజ్ చేయబోతున్నారని తెలుస్తుంది.ఈ సాంగ్ చిరంజీవి సోలో సాంగ్ గా వస్తుందని టాక్. ఆల్రెడీ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సాంగ్ నెక్స్ట్ రిలీజ్ చేయబోతున్నారట. భీమ్స్ మ్యూజిక్ కి మెగాస్టార్ స్టెప్పులు అదిరిపోతాయని అంటున్నారు. చిరు సోలో సాంగ్ కు ఉన్న క్రేజ్ తెలిసిందే. అందుకే ఈ సాంగ్ ని భీమ్స్ చాలా స్పెషల్ గా ప్లాన్ చేశాడట. ఇక ఈ సాంగ్ తర్వాత చిరంజీవి వెంకటేష్ కాంబో సాంగ్ రిలీజ్ చేయబోతున్నారట.మన శంకర వర ప్రసాద్ గారు సినిమాలో విక్టరీ వెంకటేష్ కూడా ఒక స్పెషల్ క్యామియో ఇస్తున్నారని తెలిసిందే. ఈ సినిమాలో చిరు, వెంకటేష్ కాంబినేషన్ సీన్స్ సినీ లవర్స్ కి ఐ ఫీస్ట్ అందిస్తాయని అంటున్నారు. అంతేకాదు ఈ ఇద్దరి మధ్య ఒక సాంగ్ కూడా పెట్టే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. చిరంజీవి వెంకటేష్ ఇద్దరు కలిసి చేసే సాంగ్ కచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ఫిక్స్ అయ్యారు.మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో వెంకటేష్ నటించడం అటు విక్టరీ ఫ్యాన్స్ కి కూడా ఫుల్ జోష్ అందిస్తుంది. 2026 సంక్రాంతికి రిలీజ్ కాబోతున్న ఈ సినిమా కచ్చితంగా ఫ్యాన్స్ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని అంటున్నారు. మెగాస్టార్ సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తున్న మన శంకర వర ప్రసాద్ గారుతో మెగా హిట్ టార్గెట్ గా పెట్టుకున్నారు




# పెద్దిలో మోహిత్ చౌహాన్ పాట

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది.
దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,